



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శనివారం 08 ఏప్రిల్ 2023



కోట కాలువను పట్టించుకోని నీటిపారుదల శాఖ అధికారులు

• రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కోట కాలువను నీటిపారుదలశాఖ అధికారులు పట్టించుకోకుండా గాలికి వదిలేసారని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామ పొలిమేరలో ఉన్న కోట కాలువ దెబ్బతిన్న ప్రదేశాలను మండల తెలంగాణ రైతు సంఘం సభ్యుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సామచంద్ర రెడ్డి మాట్లాడుతూ కాకతీయ కాలంలో నిర్మించిన కోట కాలువతోనే నేటికీ ప్రభుత్వం నీటి విడుదల కొనసాగిస్తోందన్నారు. కొన్ని ప్రాంతాలలో కాలువలు శిథిలావస్థకు చేరాయన్నారు. కాలువలకు పడిన లీకేజీలు, గండ్లకు మరమ్మతులు చేపట్టట్లేదని అన్నారు. కోటక కాల్వ సంబంధించిన రాంపూర్ శివారు పారుగడిలో కాలువ, శిథిలావస్తకు చేరుకున్నదన్నారు. తక్షణమే మరమ్మతులు చేయాలని అన్నారు. రాంపూర్ శివారు కాలువ డ్రాపు కింద పారుగడి 400 ఎకరాలకు పైచిలుకు ఉన్నదన్నారు. నాలుగు ఐదు సంవత్సరాల నుండి ఎకరాకు రూ. 500 వసూలు చేసి తాత్కాలిక పనులు చేపట్టారన్నారు. దీంతో చివరి సాగులో ఉన్న పంట పొలాలకు నీరందక ఎండిపోయి రైతులు నష్టపోతున్నారన్నారు. వర్షాలు రాకముందే కాలువ మరమ్మతులు చేయాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతమాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ మండల కమిటీ రైతు సంఘం అధ్యక్షులు గుండు రామస్వామి మండల కమిటీ సభ్యులు క్యాతం సూర్యనారాయణ, కడారి నాగరాజు, సోమల్లారెడ్డి, మహేందర్, మారబోయిన సారయ్య, మంగ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

• ములుగు జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి

నవతెలంగాణ- తాడ్వాయి

గ్రామాల భివద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. రూ.5 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు పనులను శుక్రవారం సర్పంచ్ బాబురావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నాగజ్యోతి మాట్లాడుతూ రహదారులతోనే గ్రామాలు అభివద్ధి చెందుతాయని భావించి ప్రభుత్వం మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు, సీసీ రోడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. మేడారం సిసి రోడ్డు మంజురు చేయించిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి వైస్ చైర్మన్, సర్పంచ్, గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నయని రోడ్డు పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మేడారం సర్పంచ్ చిడం బాబురావు, బీఆర్ఎస్ యూత్ నాయకులు మండల సోషల్ మీడియా ఇన్చార్జి కోట సురేష్, నాయకులు ఆలకుంట కృష్ణ, భూక్య పూర్ణచందర్, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



జంగు సైరన్ సభకు టీబీజీకేఎస్ సమాయత్తం

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ, సింగరేణి ప్రయివేటికరణ ను వ్యతిరేకిస్తూ నేడు బీఆర్ఎస్, తెలంగాణ బొగ్గు గారి కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తల పెట్టిన జంగుసైరన్ మహాధర్నా లో సింగరేణి కార్మికులు భారీ సంఖ్య లో పాల్గొనాలని కోరుతూ శుక్రవారం ఏరియాలోని వివిధ గనుల పై ప్రచార సభలను టీబిజీకేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాని మోడీ సింగరేణి ని ప్రైవేట్ పరం చేయమంటూనే మళ్ళీ 4 బొగ్గు బ్లాక్‌లను వేలంలో పెట్టారని, మాట తప్పిన మోడీ రాష్ట్ర పర్యటన ను నిరసిస్తూ జరిగే మహాధర్నా లో కార్మికులు అధిక సంఖ్య లో పాల్గొనాలని సింగరేణిని పరిరక్షించుకోవాలనికోరారు. మహాధరాకు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొంటారని తెలిపారు. ప్రచారసభ లలో కేటీకే -1లో ఏరియా ఇంచార్జ్ ఏబూసి ఆగయ్య, నర్సింగ రావు, చక్రపాణి, సదానందం, పిట్ కమిటీ నాయకులు కొచ్చెర్ల రవి, ఆసరి శ్రీనివాస్, కిషన్, గోల్కొండ రాజు, కేటీకే - 6లో మండ సంపత్, బి. కుమారస్వామి, కె టి కె -8లో బడితల సమ్మయ్య, సమ్మి రెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్ చెందర్, ఓసి- 2లో సజ్జనపు స్వామి, సమ్మిరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొట్టి అడవి పందులు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



అతివేగంగా వెళుతున్న ఓ టిప్పర్ ఢీకొట్టడంతో దాదాపు ఆరు అడవి పందులు మృతిచెందిన సంఘటన మండలంలోని మల్లారం ఫారెస్ట్ బిట్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కొయ్యుర్ రేంజర్ కిరణ్ కుమార్, తాడిచెర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి పూర్తి కథనం ప్రకారం తాడిచెర్ల ఓసిపి నుంచి భూపాలపల్లి కాకతీయ పవర్ ప్లాంట్‌కు బొగ్గును తరలిస్తున్న లారీలు, మల్లారం క్వారీ నుంచి ఇసుక తరలిస్తున్న లారీలలో గుర్తు తెలియని ఓ టిప్పర్ అతికవేగంతో అడవిపందులు మంద రోడ్డు దాటున్న క్రమంలో పందులను ఢీకొట్టినట్లుగా తెలుస్తోందన్నారు. క్వారీ యజమానికి, ఓసిపి అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని, ఇలాంటివి పునరావృత మైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పదో తరగతి హిందీ పేపర్ లీకులో

• పోలీసుల వైఫల్యం లేదా..?

• రాజకీయ ఒత్తిళ్లతోనే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లా కమలాపూర్‌లో పదో తరగతి హిందీ పరీక్షా పత్రం లీకు విషయంలో పోలీసుల వైఫల్యం లేదా ? అనే విషయం నేడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఏ పరీక్షా కేంద్రం నుండి పేపర్ బయటకు వచ్చిందో ఆ ఇన్విజిలేటర్‌ను సర్వీస్ నుండి రిమూవ్ చేయడమే కాకుండా ఛీఫ్ సూపరింటెండెంట్, మరో అధికారిని కూడా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకున్నారు. ఆ పరీక్షా కేంద్రానికి బందోబస్తుగా వున్న పోలీసులను, పోలీసు అధికారులపై వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ ఎందుకు చర్యలు తీసుకోలేదు ? అనే ప్రశ్న ఉత్పన్నమైంది. ఒకే పరీక్షా కేంద్రం నుండి పదో తరగతి పేపర్లు లీక్ అవుతున్నప్పుడు లేదా బయటకు వస్తున్నప్పుడు ఆ కేంద్రానికి బందోబస్తు విధులను నిర్వహిస్తున్న పోలీసు అధికారుల మాటేమిటీ ? అనేది పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు. పోలీసు కమిషనర్ తొలుత ఈ విషయంపై పెద్దగా దృష్టికేంద్రీకరించలేదు. తదుపరి రోజు చాలా లోతుగా అధ్యయనం చేసి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని ఎ1 కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం చర్చకు దారితీసింది. అదంతా బాగానే వుంది. పదో తరగతి పరీక్షా కేంద్రం వద్ద భద్రతా వైఫల్యాలపై బాధ్యత ఎవరిది ? అనే విషయం పోలీసు కమిషనర్ విస్మరించడం సమంజసం కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇదిలావుంటే కాంగ్రెస్ నేత తోట పవన్‌పై జరిగిన దాడిలో అసలు దోషులను వదిలారన్న ఆరోపణలున్నాయి. బిఆర్ఎస్ కార్పొరేటర్ భర్తను అరెస్ట్ చేసిన కేసులో మరో ఇద్దరిని వదిలి పెట్టడం వెనుక ఒక అధికార ఎమ్మెల్యే హస్తమున్నదన్నది ఆ పార్టీలో బహిరంగంగానే చర్చ సాగుతుంది. ఈ వ్యవహారాల వెనుక రాజకీయ ఒత్తిళ్ల లేవా ? ఇదిలావుంటే భూకబ్జాలో పోలీసు కమిషనర్ న్యాయం చేశాడని, పాలాభిషేకం చేయడం, ఈ పాలాభిషేకం చేసిన వారిపై పలు భూకబ్జా ఫిర్యాదులన్నాయి. వారిని శిక్షించరా..?

కమలాపూర్ మండలకేంద్రంలో అదీ పోలీసు స్టేషన్ పక్కనే వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి పదో తరగతి పరీక్షా పేపర్లు పరీక్ష జరుగుతుండగానే బయటకు వస్తున్నా, ఆ కేంద్రానికి బందోబస్తుగా వున్న పోలీసు అధికారులు ఏం చేశారు ? అన్న చర్చ సర్వత్రా జరుగుతుంది. వరంగల్ పోలీసు కమిషనర్‌గా ఎ.వి. రంగనాథ్ బాధ్యతలు స్వీకరించాక పలు పనుల్లో చురుగ్గా వ్యవహరించడం, భూ వివాదాలను పరిష్కరించడం పట్ల పాలాభిషేకాలు సైతం జరగడం చర్చకు దారితీసిన విషయం విదితమే. ఈ క్రమంలో పదో తరగతి పరీక్షా పత్రాలు బయటకు వస్తుంటే ఆ కేంద్రం వద్ద భద్రతా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారుల పాత్ర ఇందులో ఏమి లేదా ? అని ప్రశ్నిస్తున్నారు. పరీక్షా కేంద్రం నుండి ఏ గదిలో నుండి హిందీ ప్రశ్నపత్రం బయటకు వచ్చిందో తెలుసుకున్న విద్యాశాఖాధికారులు ఇన్విజిలేటర్‌కు తెలిసి జరిగిందా ? తెలియక జరిగిందా ? అనే కోణంలో విచారణ జరపకుండానే సర్వీస్ నుండి రిమూవల్ చేయడం ఉపాధ్యాయ వర్గాల్లో కలకలం రేగింది. పరీక్షా కేంద్రాల చుట్టు పోలీసులు విధులు నిర్వహిస్తుండగా బయటి వ్యక్తులు ఎలా వెళ్లగలిగారు ? ఎలా పరీక్షా పత్రాన్ని ఫోటో తీసుకొని రాగలిగారు ? అది రెండుసార్లు జరిగినట్లు స్వయంగా పోలీసు కమిషనర్ రంగనాథ్ చెప్పడం గమనార్హం. ఈ వైఫల్యంపై పోలీసు కమిషనర్ దృష్టి సారించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పోలీసుల వైఫల్యం లేదా ..?

పదో తరగతి పరీక్షలు జరుగుతున్నప్పుడు 144 సెక్షన్ విధించడంతోపాటు ప్రతి పరీక్షా కేంద్రానికి పోలీసు బందోబస్తు నిర్వహించడం, ఇన్స్‌పెక్టర్, ఎస్సైస్థాయి అధికారులు నిరంతరం పెట్రోలింగ్ చేయడం తెలిసిందే. కమలాపూర్ పరీక్షా కేంద్రానికి సైతం బందోబస్తులో పోలీసులున్నారు. అదేవిధంగా పోలీసు అధికారులు ఇక్కడ పెట్రోలింగ్ చేసినా పరీక్షా కేంద్రం నుండి ఒక మైనర్ పరీక్షా పత్రాలను ఫోటోలను తీసుకొని బయటకు వచ్చి సామాజిక మాధ్యమాల్లో పెడుతుండడంపై పోలీసు శాఖ నిఘా కొరవడిందన్నది బహిరంగ రహస్యమే. దీనికి పోలీసు శాఖ బాధ్యత వహించదా ? అనే విషయం పోలీసు కమిషనర్ ఎ.వి. రంగనాథే స్పష్టం చేయాల్సి వుంది.

పోలీసు అధికారులపై చర్యలుండవా..?

విద్యాశాఖ ఉన్నతాధికారులు హిందీ పరీక్షా పత్రం పరీక్ష జరుగుతుండగానే బయటకు వెళ్లడంపై సీరియస్‌గా స్పందించి సదరు ఇన్విజిలేటర్‌ను సర్వీస్ నుండి రిమూవ్ చేస్తున్నట్లు ప్రకటించారు. మరీ పోలీసు కమిషనర్ భద్రతా కల్పించడంలో వైఫల్యం చెందినందుకు పోలీసు అధికారులు, సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటీ ? అని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.

ఆంతర్యం ఏమిటీ..?

పదో తరగతి ప్రశ్నాపత్రాలు బయటకు రావడమే కాదు.. ఇటీవల టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హన్మకొండ నగర పర్యటనలో ఆ పార్టీ నేత తోట పవన్‌పై దాడి జరిగితే అసలు దోషులను వదిలి, ఇతరులపై కేసు పెట్టడం చర్చనీయాంశంగా మారింది. కొట్టిన వాడినే సాక్షిగా నమోదు చేయడం ఈ కేసులో కొసమెరుపు. ఇదిలావుంటే భూకబ్జాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలపై కూడా కేసులు పెట్టామని చెబుతున్న పోలీసు కమిషనర్ తోట పవన్‌పై దాడి చేసిన ఘటనలో అసలు దోషులను ఎందుకు వదిలారో స్పష్టం చేయాల్సి వుందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు.



రాజకీయ ఒత్తిళ్లు..

వరంగల్ పోలీసు కమిషనర్‌పై రాజకీయ ఒత్తిళ్ల పనిచేస్తున్నాయని తోట పవన్ కేసులో స్పష్టమవుతుండగా, పలు భూ కబ్జాల్లోనూ పలువురు నేరుగా ఫిర్యాదు చేసినా స్పందించలేదని బాధితులు వాపోతున్నారు. రాజకీయ ఒత్తిళ్లతోనే పోలీసు అధికారులు పనిచేస్తుండడం క్షేత్రస్థాయిలో విమర్శలకు తావిస్తుంది. ఎనుమాముల పోలీసు స్టేషన్ పరిధిలో రెండు భూ కబ్జాల కేసులకు సంబంధించి బాధితులు నేరుగా పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఇందులో ఒక కేసులోనే పోలీసు కమిషనర్ స్పందించారు. ఇందులోను మాజీ కార్పొరేటర్‌తోపాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నా అధికార పార్టీ ఎమ్మెల్యే జోక్యంతో ఇద్దరిని వదిలేసి కేవలం మాజీ కార్పొరేటర్‌పై కేసు నమోదు చేశారని వారి అనుచరులు చెబుతున్నారు. ఈ వ్యవహారం వెనుక రాజకీయ ఒత్తిళ్లే పనిచేసినట్లు స్పష్టమవుతుంది. వరంగల్ తూర్పులో ఒక కార్పొరేటర్‌ను అదుపులోకి తీసుకుంటే నేరుగా ఎమ్మెల్యేనే వచ్చి తీసుకుపోయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీని వెనుక రాజకీయ ఒత్తిళ్లే కారణమనేది బహిరంగ రహస్యమే. ఇదిలావుంటే భూకబ్జా కేసులను పరిష్కరించినందుకు పోలీసు కమిషనర్‌కు పలువురు పాలాభిషేకం చేయడం చర్చకు దారితీసింది. ఈ పాలాభిషేకం చేసిన వారిలో పలువురిపై భూ కబ్జా ఫిర్యాదులుండడం గమనార్హం.

దళితుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

• ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మెన్ బండ శ్రీనివాస్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్/ రఘునాథపల్లి/దేవరుప్పుల

దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తుందని, దళితుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా పథకాలు అముల చేస్తుందని ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మెన్ బండ శ్రీనివాస్ అన్నారు. దళితబంధు సర్వే పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం జనగామ జిల్లాలో పర్యటించి పలువురు లబ్దిదారులను కలిసి పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. రఘునాథపల్లి మండలం కోమళ్ళలో, దేవరుప్పుల మండలం



బంజర గ్రామంలో పర్యటించారు. దళిత బంధు ద్వారా లబ్దిపొందిన వారిని కలుసుకున్నారు. కోమళ్ళ గ్రామంలో లబ్దిదారులు ఏర్పాటు చేసుకున్న డైరీని స్వయంగా పరిశీలించారు. డైరీ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. బంజారా గ్రామానికి చెందిన సంగి నర్సయ్య దళిత బంధు పథకం ద్వారా క్లాత్ ఎంపోరియం షో రూంను ఏర్పాటు చేసుకొని ఉపాధిని పొందుతున్న విషయాన్ని తెలుసుకొని అక్కడకు వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మెన్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ దళితులను ఆర్థికంగా ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. లబ్ధిదారులు నిబద్ధతతో పని చేసి పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ పథకాలు దేశానికే గొప్ప ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా లబ్దిదారులను చైర్మెన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఇ.డి. డాక్టర్ వెంకన్న, సాంఘీక సంక్షేమ అధికారి కోర్నెలియస్, సూపరెంటెంట్ ఆంజనేయప్రజాద్, లబ్దిదారులు మధుసూదన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కుమార్ యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



భూపాలపల్లి జిల్లా బీసీ వర్కింగ్ జర్నలిస్ట్ ఉపాధ్యక్షుడుగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్ (నవ తెలంగాణ)ను నియమించినట్టు జిల్లా అధ్యక్షుడు సామల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు సామంతుల శ్యామ్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పావుశెట్టి శ్రీనివాస్, కోశాధికారి పశుల రాజు, బెల్లం తిరుపతి, అడ్డగట్ల శ్రీదర్ తోపాటు జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకంతో బాధ్యత అప్పజెప్పినందుకు తాను జర్నలిస్టుల హక్కుల కోసం, యూనియన్లకు అతీతంగా పోరాటం చేస్తానని కుమార్ యాదవ్ తెలిపారు.



గులాబీ గూటికి చేరిన 'కర్రు'

మంత్రి కొప్పుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాగయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలో రాజకీయ ముఖచిత్రం మారనుంది.సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో పార్టీలలో చోటా,మోటా నాయకులు చేరికలు ఊపందుకున్నాయి.మంథని నియోజకవర్గంలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల్లో పని కొన్ని నెలలుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సమాజ సేవలో పని చేస్తున్న కర్రు నాగయ్య శుక్రవారం గులాబీ గూటికి చేరారు.కర్రు నాగయ్య వ్యాపారం చేస్తూ మొదటగా మంథని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటి చేశారు.ఆ తరువాత గత ఎన్నికల్లో కాంగ్రెస్ లో చేరి మాజీ మంత్రి, ప్రస్తుత మంథని ఎమ్మెల్యే శ్రీదర్ బాబుకు మద్దతు పలికారు.కొన్ని నెలలుగా రాజకీయ పార్టీల కార్యకలాపాలకు దూరంగా ఉంటూ పార్టీలకు అతీతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. మంథని నియోజకవర్గంలో జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి నాగయ్య కు గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిసి నేతగా పేరుపొందిన నాగయ్య ఇటీవల పేద్దపల్లి జెడ్పి చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మదుకర్ ను ఇటీవల మర్యాదపూర్వకంగా కలిశారు.బీఆర్ఎస్ లో చేరికపై ఇరువురు చర్చించారు.పుట్ట గ్రీన్ సిగ్నల్‌తో నాగయ్య బీఆర్ఎస్ లో చేశారు.

మొదటి రోజు స్ప్రింగ్ స్ప్రే వేడుకలు

• ఆకర్షణగా నిలిచిన పలు ఈవెంట్లు..

• వేడుకలకు హాజరైన యాంకర్ సుమ

• ఆకట్టుకున్న ప్రో షో

నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు ప్రతి సంవత్సరం విద్యార్థులచే నిర్వహించబడే స్ప్రింగ్ స్ప్రే వేడుకలు 2023 గాను గురువారం ప్రారంభమయ్యా. మూడు రోజులపాటు జరిగే వేడుకలను 7, 8, 9తేదీల నిర్వహిస్తుండగా శుక్రవారం మొదటి రోజు నిర్వహించిన పలు ఈవెంట్లు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దాదాపు 50కి పైగా ఈ నిర్వహించడంతో విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య ఈవెంట్లలో పాల్గొన్నారు. నిట్ వరంగల్ విద్యార్థులే కాకుండా పలు ఇంజనీరింగ్ కళాశాల నుండి హాజరైన విద్యార్థులు వేడుకలలో భాగస్వాములయ్యారు. శుక్రవారం నిట్ ఆవరణలోని అంబేద్కర్ లర్నింగ్ సెంటర్ నందు నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ యాంకర్ సుమ కనకాల హాజరయ్యారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ప్రతిభ దాగి ఉంటుందని ప్రతిభను వెలికి తీసి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఆసక్తి కలిగిన విభాగాన్ని ఎంచుకొని లక్ష్య సాధన దిశగా వెళ్లాలన్నారు. తల్లిదండ్రుల ఆశయ సాధనాలకు అనుగుణంగా యువత ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నిట్







డైరెక్టర్ ఎన్వి రమణారావు, డిన్ స్టూడెంట్ వెల్ఫేర్ పులి రవికుమార్, ఫ్యాకల్టీ అడ్వైజర్ హిరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రో షో డీజే నైట్

స్ప్రింగ్ స్ప్రే వేడుకలలో భాగంగా నిర్వహించిన ప్రోషో కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. డీజే నైట్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని నృత్యాలు చేశారు.

వరల్డ్ క్లాసు మైక్రో ఆర్ట్..

వరంగల్ కు చెందిన అజయ్ కుమార్ సూది పై తయారుచేసిన మైక్రో ఆర్ట్ ఎగ్జిబిషన్ విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకుంది. అజయ్ కుమార్ వరల్డ్ క్లాసు మైక్రో ఆర్ట్ ఎగ్జిబిషన్ కలను తిలకించడానికి విద్యార్థులు భారీగా తరలివచ్చారు. దాదాపు 20 రకాల మైక్రో ఆర్ట్ లను ఎగ్జిట్ లో పెట్టారు. 2019 బొంబాయిలో జరిగిన మైక్రో ఆర్ట్ ఎగ్జిబిషన్లో అజయ్ కుమార్ పాల్గొని రెండవ స్థానాన్ని కైవసం చేసుకుని 5000 డాలర్లు గెలుపొందారు.

ఇమేజెస్ స్టాటర్స్

నిట్ వరంగల్ బీటెక్ థర్డ్ ఇయర్ విద్యార్థులు మణిదీప్ శ్రావణిలు ఇమేజ్ స్టార్టర్స్ ఈవెంట్ నిర్వహించారు. ఈవెంట్ లో పాల్గొన్న విద్యార్థులు ఇచ్చిన ఫోటో ఆధారంగా సమయంలో కొత్త కథను చెప్పే పద్ధతి విద్యార్థులను ఎంతో ఆకట్టుకుంది. ఫోటో ఆధారంగా కథను చెప్పిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయనున్నారు.

కరోకే సింగింగ్..

ఫైనల్ ఇయర్ విద్యార్థులు షబ్నూర్, సాత్విక్ కి పాటల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించగా పోటీలలో పాల్గొనడానికి విద్యార్థులు ఆసక్తి చూపారు. నచ్చిన పాటని బ్యాక్ గ్రౌండ్ ఆధారంగా పాట పాడి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ఈవెంట్ అందర్నీ ఆకర్షించింది. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయనున్నారు.

జనగామ పట్టణంలో చోరీ...

8 తులాల బంగారం రూ. 80,000 ఎత్తుకెళ్లిన దొంగలు

నవతెలంగాణ-జనగామ

ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఇంట్లోని బంగారం, నగదు, వస్తువు లను ఎత్తుకెళ్లిన సంఘటన జనగామ పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న మెరుగు భవానంద రెడ్డి ఇంట్లో గురువారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోనే బీరువా లో ఉన్న 18 గ్రాముల గోల్డ్ చైన్, 6 గ్రాముల చిన్న గోల్డ్ చైన్, మూడు బంగారు రింగులు, మూడు జతల కమ్మలు, డైమండ్ రింగు, బ్రాస్లెట్, నల్లపూసల తాడు బంగారు బంగారు ఆభరణాలతో పాటు 80 వేల రూపాయల నగదు, రెండు ఐపాడ్లు ఎత్తుకెళ్లారు. వీటి విలువ సుమారు రూ. 6లక్షలకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు జనగామ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సింగరేణి ప్రైవేటీకరణను నిలిపివేయాల్సిందే....

• నేటి మహాధర్నాను విజయవంతం చేయాలి

• బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణి ప్రైవేటీకరణను నిలిపివేయాల్సిందేనని, కేంద్ర బీజేపీ సర్కార్ కుట్రలను తిప్పి కొట్టాలని ఇదే క్రమంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు వరంగల్ రూరల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె 'నవతెలంగాణ 'తో ప్రత్యేకంగా మాట్లాడారు.. సింగరేణిని ప్రైవేటీకరించబోమని 2022 నవంబర్ 12 న రామగుండంలో ప్రధాని ఇచ్చిన మాట తప్పారని గుర్తు చేశారు. యూటర్న్ తీసుకున్న కేంద్ర బిజెపి ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వేలం లేకుండా సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తాజాగా సింగరేణిలోని మరోసారి బొగ్గు గనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ స్థాయిలో మహా ధర్నా కార్యక్రమాలను చేపట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించినట్టు తెలిపారు. కేంద్రం కుట్రపూరితంగా గనుల వేలం ప్రక్రియను మరోసారి తెరపైకి తీసుకువచ్చిందన్నారు. అటు సింగరేణి కార్మికులు తెలంగాణ ప్రజలు ఏకకంఠంతో సింగరేణి కోసం ప్రత్యేకంగా గనులు కేటాయించాలని కోరినా, పట్టించుకోకుండా మరోసారి సత్తుపల్లి బ్లాక్ 3, శ్రావణ పల్లి, పెన గడప గనుల వేలం కోసం నోటిఫికేషన్ కేంద్రం ఇచ్చిందన్నారు. మార్చి 29 నుంచి మే 30 వరకు ఈ గనులకు వేలం ప్రక్రియను నిర్వహించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ ప్రయత్నాలను బీఆర్ఎస్ వ్యతిరేకించిందని గుర్తు చేశారు. సింగరేణికి అవసరమైన బొగ్గు గనులను నేరుగా కేటాయించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కూడా గనులు కేటాయించకుండా ఆ సంస్థను దివాలా తీయించిన కేంద్రం అదే విష ప్రయోగాన్ని ఇక్కడ అమలు చేయాలని చూస్తుందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ కేంద్ర ప్రభుత్వ కుట్రలను అడ్డుకుని తీరుతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు మాత్రం నామినేషన్ పద్ధతిన భారీగా లిగ్నైట్ గనులు కేటాయించిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారన్నారు. గుజరాత్ మాదిరిగానే తెలంగాణలోని సింగరేణికి బొగ్గు గనులను కేటాయించాలని కోరినప్పటికీ పెడచెవిన పెట్టిందన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించమంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన ప్రకటలన్నీ కల్లబొల్లి మాటలేనని తేలిపోయిందని గుర్తుచేశారు. నవంబర్ 12 , 2022న రామగుండం పర్యటన సందర్భంగా సాక్షాత్తూ ప్రధాన మంత్రే.. సింగరేణి బొగ్గుగనులను ప్రైవేటీకరించం అని మాటిచ్చి నిలుపుకోలేకపోయారని గుర్తుచేశారు. ప్రధాని మరోసారి రాష్ట్రానికి రాబోతున్న తరుణంలో దానిపై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అటు ఉత్పత్తిలోనూ, లాభాల్లోనూ, పిఎల్ఎఫ్ లోనూ సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న సింగరేణిని ప్రైవేటీకరించాల్సిన అవసరం ఏమొచ్చిందో చెప్పే దమ్ము కేంద్ర ప్రభుత్వంలోనే ఏ ఒక్కరికైనా ఉందా అని నిలదీశారు. సింగరేణి సంక్షోభంలోకి వెళితే దక్షిణ భారతదేశ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ కుప్పకూలుతుందనే సంగతి ప్రధానికి తెలియదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గుర్తింపు, గౌరవాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం ఓర్వలేకపోతోందన్నారు. విద్యుత్ ఉత్పత్తిని దెబ్బతీసి.. తద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కరెంట్ లేకుండా చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24 గంటల పాటు ఇస్తున్న నాణ్యమైన విద్యుత్ సరఫరాను అడ్డుకోవాలనే సింగరేణిపై కక్ష కట్టిందన్నారు. రాష్ట్రంలోని దళిత, గిరిజన, కులవత్తులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ ఫలాలను గండికొట్టాలని కేంద్రం చూస్తోందన్నారు అందుకే ఉచిత పథకాలను.. అనుచితాలని స్వయంగా ప్రధానమంత్రి ప్రకటించడం ఆయనకు పేదప్రజలపై ఉన్న కక్షపూరిత వైఖరిని వెల్లడిస్తుందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను తెలంగాణ బలంగా అడ్డుకోవడం, మోటర్లకు



మీటర్లు పెట్టమని తెగేసి చెప్పడంతో కేంద్రం దొడ్డిదారిలో సింగరేణిపై కన్నేసిందని మండిపడ్డారు. సింగరేణి ప్రైవేటీకరణ పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే జంగ్ సైరన్ మోగిస్తామని అన్నారు. మరో ప్రజా ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించారు. సింగరేణి ప్రయివేటు పరం అయితే సింగరేణి కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతారని, వారసత్వ ఉద్యోగాలు, ఉద్యోగ భద్రత, నియామకాలలో రిజర్వేషన్లు, వారికిచ్చే బోనసులు, అలవెన్సు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు పూర్తిగా రద్దు అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే సింగరేణిని ప్రైవేటీకరించే కుట్రలపైన ఉద్యోగులు, కార్మికుల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారని, వారికి బీఆర్ఎస్ అండగా ఉంటున్నదని గుర్తుచేశారు. నేడు హైదరాబాద్‌కు ప్రధాని మోడీ రాకను నిరసిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగే మహాధర్నాకు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు బీఆర్ఎస్ నాయకులు, కర్షకులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.





ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు

- జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్‌కుమార్

నవతెలంగాణ - ములుగు

వేసవికాలం ప్రారంభమై ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులకు, ఇతర ప్రజల దాహార్తి తీర్చడానికై సిఐ మేకల రంజిత్ కుమార్, ఎస్ఐ పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని



జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, హూ ఇస్ ది అశోక్ కుమార్ లు బస్సు ప్రయాణ ప్రాంగణం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ చలివేంద్రాన్ని ఉపయోగించుకుని దాహార్తించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ ములుగు రంజిత్ కుమార్, ఎస్సై ములుగు పవన్ కుమార్, ఇతర సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వాకపల్లి ఆదివాసి మహిళ అత్యాచార బాధితుల తీర్పును నిరసిస్తున్నాం



- సామాజిక న్యాయం కోసం దళిత బహుజనులు ఐక్యం అవ్వాలి : సామాజిక న్యాయ వేదిక

నవతెలంగాణ - ములుగు

వాకపల్లి ఆదివాసి మహిళ అత్యాచార బాధితుల తీర్పును నిరసిస్తున్నమని సామాజిక న్యాయ వేదిక పిలిపించింది. సామాజిక న్యాయ వేదిక జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం ముస్లిం భవన్ లో జరిగిందిజ దీనికి మున్నూరు కాపు,ముస్లిం, చాకలి,రజక, యాదవ,విశ్వ బ్రాహ్మణ మాదిగ లంబాడా ఆదివాసి గిరిజన, పద్మశాలి, గౌడ, ముదిరాజ్ సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సమావేశం జిల్లా కార్యదర్శి కోరే రవి యాదవ్ అధ్యక్ష తన శు జరగగా ఏంఆర్‌పిఎస్ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగ, ఆదివాసి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్ కుమార్, సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యసబోయిన సాంబయ్య యాదవ్ హాజరై మాట్లాడారు. దళిత బహుజన మైనార్టీ ఆదివాసి గిరిజన వర్గాల పైన నానాటికీ దాడులు అధికం అవుతున్నాయన్నారు. రాజ్యాధికారం మన చేతికి వచ్చిన నాడే ఈ వర్గాలలో సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది అన్నారు. దేశం లో రాను రాను దళిత ఆదివాసీ మహిళల పై జరుగుతున్న అత్యాచారాల సంఖ్య పెరుగుతుంది తప్ప న్యాయం మాత్రం దక్కటం లేదన్నారు. 2007 ఆగస్టు 19 న విశాఖ మన్యం లో నీ తూర్పు కొండలలో కొందు ఆదిమ తెగల 11 మంది మహిళలపై జరిగిన అత్యాచారం తీర్పును సామాజిక న్యాయ వేదిక తీవ్రంగా కందిస్తుందని, నిందితులకు శిక్ష పడని తీర్పుతో న్యాయం ఎలా జరుగుతుందని అన్నారు. 16 సంవత్సరాలు కేసు నీ పొడిగించి చివరకు నిందితులను నిర్దోషిగా ప్రకటించడం దారుణమన్నారు. ఈ కార్య క్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు నల్లెల కృష్ణమూర్తి పటేల్, గౌడ సంఘం జెఎసి జిల్లా అధ్యక్షులు ముంజాల బికపతి గౌడ్ ముస్లిం న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ రపతుల్ల, రజక సంఘం జిల్లా అధ్యక్షులు గూడెల్లి ఓదెలు, విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుంటోజు రమేష్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె చంద్రేఖర్ చారి.లంబాడీ న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు అజ్మీరా మంగి నాయక్ ప్రధాన కార్యదర్శి బాడవత్ రాజేందర్ నాయక్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డిపి జనార్ధన్ ముదిరాజ్ న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకట మల్లయ్య ఏంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు జన్ను రవి, జాతీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'రాజు చావుకు బాధ్యులైన అటవీశాఖ అధికారులను అరెస్టు చేయాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలం ఎడ్లపల్లి గ్రామానికి చెందిన భూక్యా రాజు నాయక్ అటవీ శాఖ అధికారుల వేధింపుల వల్లనే చనిపోయాడని,ఈ చావుకు బాధ్యులైన అటవీశాఖ సెక్షన్, బీట్ అధికారులను వెంటనే అరెస్టు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీర పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేయబడ్డ హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ఇక్కడి అటవీశాఖ అధికారులు రాజునాయక్‌ను 15 సంవత్సరాల నుంచి నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ నుండి బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో అటవీ శాఖ అధికారుల వేధింపుల వల్ల పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. దురాదష్ట కొద్దీ మత్యువాత నుండి బయటపడగా నిన్న అదే వేధింపులతోని మృతి చెందడం బాధాకరమన్నారు. మహాదేవపూర్ సబ్ డివిజన్లో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయితే ఇక్కడి పోలీసులు నీరుగారుస్తున్నారని అటువంటి అధికారులపై ఎస్పీ దష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు. అటవిశాఖ ఉన్నత అధికారులు సెక్షన్ అధికారి, రేంజ్, బీట్ అధికారులను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

సబియా మహాదత్ తొలగింపును ఉపసంహరించుకోవాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



10వ తరగతి పరీక్షల్లో హన్మకొండ జిల్లా కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం నుండి హిందీ పేపర్ బయటకు వచ్చిన సంఘటనలో ఇన్విజిలేటర్ సబియా మహాదత్‌ను ఉద్యోగం నుండి తొలగిస్తూ అక్కడి డిఇఒ ఇచ్చిన ఉత్త ర్వులను వెంటనే నిలుపుదల చేయాలని, సమగ్ర విచారణ జరిపిన అనంతరమే చర్యలు తీసుకోవాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 4న కమలాపూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ రూం నంబరు 3 నుండి పేపర్ బయటకు వచ్చిన ఘటనలో బాధితురాలిని చేస్తూ ఇన్విజిలేటర్ నేరెళ్ళ యుపిఎస్ ఉపాధ్యాయిని సిబియా మహదత్‌ను విచారణ లేకుండా సర్వీస్ నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పేపర్ లీకేజీ ఘటనలో ఎవరి పాత్ర ఏమిటో తేల్చి నిందితులకు కఠినంగా శిక్షించాల్సి పోయి ఉపాధ్యాయులను భయభ్రాంతులను గురిచే యడం తగదన్నారు. సీసీఏ నిబంధనలు పాటించకుండా ఏక పక్షంగా ఉద్యోగం నుండి తొలగించడం సమంజసం కాదన్నారు. డీఈఓ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో పలువురు ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగం నుండి తొలగించడం సరికాదు

నవతెలంగాణ - ములుగు

పదవ తరగతి హిందీ పరీక్ష రోజున జరిగిన పేపర్ లీకేజీ కి బాధ్యులుగా చేస్తూ హన్మకొండ జిల్లా కమలాపురం బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం లో ఇన్విజిలేటర్ గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు సబియా మదాహత్‌ను ఉద్యోగం నుండి తొలగించడం సరికాదని, డిస్మిస్ ను వెంటనే ఎత్తి వేసి సమగ్ర విచారణ తర్వాతనే చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా శాఖ, యూఎస్పిసి స్టీరింగ్ కమిటీ బాధ్యులు గొప్ప సమ్మారావు, చాపబాబు, వాసదేవరెడ్డి, గన్ రెడ్డి ఆదిరెడ్డి, హట్కర్ సమ్మయ్య, జక్కుల వెంకటస్వామి, రేగ నరేంద్ర కుమార్, పల్లె నాగరాజు, దిలీప్, చంద్రారెడ్డి, ఉప్పస్వామి, లక్ష్మి నారాయణ ప్రకటనలో కోరారు. పథకం ప్రకారం కుట్ర పూరితంగా, భద్రతా వైఫల్యం కారణంగా జరిగిన చర్యకు ఉపాధ్యాయురాలిని విధులనుండి తొలగించేంత పెద్ద శిక్ష విధించడం సరికాదఅన్నారు. పరీక్షా కేంద్రం లో భద్రతను పెంచి, విద్యాశాఖ నిరంతర పర్యవేక్షణ లో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి తగిన వాతావరణం కల్పించాలని అన్నారు. పేర్కొన్నారు.

గాయపడిన వ్యక్తికి జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌కు చెందిన ప్రమాదానికి గురై కాలుకు దెబ్బ తగిలన టిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్లెర్ల మహేశ్వర చారి ని ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, స్థానిక సర్పంచ్ గౌరమ్మ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, స్థానిక సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు బండారు చంద్రయ్య, ముంద్రాతి రాజశ్రీ, కోఆప్షన్ సభ్యులు దిలావర్ ఖాన్, నాయకులు రంగు



సత్యనారాయణ, సయ్యద్ హుస్సేన్ మేడిశెట్టి మల్లయ్య దేశోజు కోటయ్య, గండు బిక్షపతి, ఆలేటి ఇంద్రారెడ్డి, బందెల తిరుపతి, యాలం విక్రమ్, కొంకతి సత్యం, అప్పాజీ రతన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యమే ఆస్తిగా భావించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ- ములుగు

ప్రతి ఒక్కరూ ఆరోగ్యమే ఆస్తిగా భావించి, ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీకి శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ పరిశుభ్రత పాటించాలని, ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రత ఉండేలా చూసుకోవాలని కోరారు. చిన్నారులకు టీకాలు తప్పకుండా ఇప్పించాలని అన్నారు. ప్రజలతోపాటు గర్భిణీలు ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని అన్నారు. తద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. కుటుంబ నియంత్రణ దంపతులు పాటించాలని అన్నారు. ఇద్దరు పిల్లల తర్వాత సంతానం



వద్దు అనుకున్న దంపతులు మగవారికి ఎన్ఎస్వి వ్యాసక్టమీ ఆపరేషన్, స్త్రీలకు టు బెక్టమి ఆపరేషన్ పాటించాలని తెలిపారు. బాల్యవివాహాలు చేయకూడదని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ రెండు వారాలకు పైబడి దగ్గు ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని, క్షయ వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే చికిత్స తీసుకోవాలని ప్రభుత్వం ద్వారా ఉచితంగా చికిత్స ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డెమో తిరుపతయ్య, సిహెచ్ఓ దుర్గారావు, సంపత్ రావు, రాయిని గూడెం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై ఏసీపీ విచారణ ...

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ఇందిరానగర్ చెందిన ఎస్సీ రాగిశెట్టి మధు చేసిన ఎస్సీ ఎస్టీ ఫిర్యాదు మేరకు శుక్రవారం ఏసీపీ దేవేందర్ రెడ్డి, సీఐ నాగ బాబు, ఎస్ఐ నవీన్ కుమార్ విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఏసీపీ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల మండల కేంద్రం కు చెందిన శివ రాత్రి తిరుపతి, నరసిములు, కొంచెపు నరేష్ లు వ్యక్తిగత కక్షలతో గోపాల్ నగర్ నర్సరీ వద్ద అటకాయించి కులం పేరుతో దూషించడం తో పాటు మరో నలుగురు వ్యక్తులతో కలసి కర్రలతో దాడి చేశారని తెలిపారు. సంఘటన స్థలం వద్ద విచారణ జరపడంతో పాటు నెట్ వర్క్ లొకేషన్ లో సంఘ



టన స్థలం వద్ద దాడి జరిగినప్పుడు అనుమానితులను ఆరా తీశామన్నారు. త్వరలోనే జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో సమాచారం సేకరణ ప్రకారం దాడి వెనుక జరిగిన బాధ్యులపై చర్యలు తప్పవని వెల్లడించారు. ఈ విచారణలో ఇరువురి పెద్దమనుషులు, సంబంధిత బాధ్యులు పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రానికి కేంద్రం ఏం చేసిందో తెలపాలి

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో రాష్ట్ర ప్రజలకు తెలపాలని జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ కోరిక గోవింద్ నాయక్ డిమాం డ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ విభజన చట్టం లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులకు రాకుండా అడ్డుకుంటు రాష్ట్రంలో అలజడులు జరుపుతూ విద్యార్థులు, రాష్ట్ర ప్రజల జీవితాలతో బిజేపి ప్రభుత్వం, నాయకులు చెలగాటం ఆడుతున్నారని అన్నారు. రాష్ట్రానికే తలమానికంగా నిలిచిన సింగరేణి బొగ్గు గనులను వేలం వేస్తూ ప్రైవేటికరణ చేసేవిధంగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్మేస్తు దేశ సంపదను దోచుకుంటున్నారన్నారు. నేడు రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని మోడీ గిరిజన విశ్వవిద్యాలయం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ను ఎందుకు ఎర్పాటు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొద్ది రోజుల క్రితం స్వయంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ 10 వ తరగతి పేపర్ లీకేజీ లో అడ్డంగా దొరికిపోయి ఇంకా విద్యార్థుల మీద కపట ప్రేమ చూపిస్తూ రాష్ట్రంలో అలజడులు చేయాలనే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య ఇంచర్ల పిఎసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు,సర్పంచ్ దాసరి రమేష్, జిల్లా బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రాసమల్ల సురేందర్, సీనియర్ నాయకులు గంద్ర కోట సుధీర్, గరిగే రఘు, లియకత్ అలి,గ్రామ పార్టీ అధ్యక్షులు అమర్ సింగ్,వార్డ్ సభ్యులు బల్లురి నవీన్, కాసిం, గడ్డం భద్రయ్య,నగేష్,లింగా మూర్తి, మహిళా నాయకురాలు వసంత,పద్మ, సంధ్య, జ్యోతి, నాజియ తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా పరిషత్‌కు నేషనల్ పంచాయతీ అవార్డు

నవతెలంగాణ- ములుగు

కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన నేషనల్ పంచాయతీ అవార్డులలో నానాజీ దేశముఖ్ సర్వోత్తమ్ పంచాయతీ సతత వికాస్ పురస్కార్ విభాగంలో ములుగు జిల్లా పరిషత్ రెండవ స్థానాన్ని దక్కించుకొని మూడు కోట్ల రూపాయల నగదు పురస్కారానికి ఎంపికైందిమన ములుగుకు పంచాయతీ అవార్డు రావడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ , కృషి చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కీ జెడ్పీ చైర్మన్ జగదీష్ కీ, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి కీ, సహకరించిన కీ అధికారులకు, సీఈఓ ప్రసూన రాణి సిబ్బందికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

మండలాభివృద్దే ప్రధాన లక్ష్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు చెట్ల జయ శ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలం లోని నెల్లుట్ల గ్రామం 1వ వార్డులో మండల పరిషత్ నిధుల నుండి మంజూరు చేసిన 4 లక్షల రూ.ల %జజ% రోడ్డు పనులను జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ గౌరవ చిట్ల జయశ్రీ



ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు దీకొండ రాజు, గడ్డం యాదగిరి, లింగమూర్తి గ్రామస్తులు పాలొన్నారు.

నిధులు కేటాయించాలి : శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం



వెంకటాపురంలో మౌలిక వసతులకు నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి మండల కేంద్రా నికి చెందిన సుప్రీం,హైకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి నివాసంలో కలిసిన శ్రీనివాసరెడ్డి మండల కేంద్రంలోని సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మండల కేంద్రంలో జూనియర్ కళా శాల, డిగ్రీ కళాశాల,ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. వాజేడు మండలంలోని భోగత జలపాతం అభివద్ధికి రూ. 100 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. వాజేడు మండంలంలోని మోడీ కుంట వాగు ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంకు రూ.300కోట్ల నిధులు కేటాయించాలని, అకాల వర్షాలు కురిసి పంటలు దెబ్బతిన్నాయి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

పౌష్టికాహారం తోనే ఆరోగ్యం

నవతెలంగాణ- కాటారం

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని ఏఎన్ఎం సరోజన అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కాటారం మండలంలోని ధన్వాడ వెల్నేస్ సెంటర్ లో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాటాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటే ప్రాణ రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.తగినంత యోగ, వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, జ్యోతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

జెన్కో అధికారులు తప్పుడు సమాచారం చెప్పడం సరికాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మానేరు నుంచి తాడిచెర్ల ఉర చెరువు వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం కోటి రూపాయలు ఆర్అండ్ బి శాఖకు డిపాజిట్ చేశామని జెన్కో అధికారులు తప్పుడు సమాచారం చెప్పడం దారుణమని, ఇది సరికాదని మంథని మార్కెట్ డైరెక్టర్ దేవేర్నేని రాజేశ్వరరావు ఆరోపించారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఆర్డిఓ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన నిండు గ్రామ సభలో టిఎస్ జెన్కో అధికారులు అసత్యపు ప్రచారాలు చేయడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణం కోసం డబ్బులు డిపాజిట్ చేసినట్లుగా నిండు ప్రజాక్షేత్రంలో అబద్ధాలు చెప్పడం దేనికి నిదర్శనమో చెప్పాలని ప్రశ్నించారు.ఉన్న తారు రోడ్డును ధ్వంసం చేసి,రోడ్డు వేయడంలో జెన్కో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.తప్పుడు సమాచారం పై త్వరలో కలెక్టర్ ఫిర్యాదు చెయనున్నట్లుగా తెలిపారు.

సింగరేణిని కాపాడుకుందాం

ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్

నవతెలంగాణ - ములుగు

కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను పూర్తిగా ప్రవేటికరించి చేతులు దులుపుకొవాలని చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు,రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మహా ధర్నాకు ములుగు జిల్లా,నియోజకవర్గ పరిధిలో బిఆరెస్ శ్రేణులు స్వచ్చందముగా పాల్గొని విజయవంతం చేయాలని ములుగు జిల్లా బిఆరెస్ పార్టీ అధ్యక్షులు,ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ శుక్రవారం పిలుపునిచ్చారు.మన సింగరేణిని మనం కాపాడుకుందామని, ఉచిత విద్యుత్ నిలిపి వేసేందుకు చేస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలన్నారు.ప్రతి ఒక్కరు శనివారం ఉదయం 11 గంటలకు జరిగే మహా ధర్నాలో బిఆరెస్ శ్రేణులు పాల్గొనాలని జగదీష్ పిలుపునిచ్చారు.

'ఆర్టిజన్ కార్మికులను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలి'

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని తెలంగాణ విద్యుత్‌శాఖ యూనియన్ హెచ్82 జెన్కో యూనిట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలువేరు మల్లయ్య అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 2017 లో 23 వేలమంది ఆర్టిజన్ కార్మికులను విద్యుత్ శాఖలో విలీనం చేశారన్నారు. వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించడం జరిగినదని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ శాసనసభలో ప్రకటించిన ఇప్పటివరకు అది అమలు కాలేదన్నారు. సంస్థను నమ్ముకుని తక్కువ వేతనాలతో ఇబ్బందులు పడుతూ రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ యాజమాన్యం ఆర్టిజన్ కార్మికులను గుర్తించి న్యాయం చేయాలన్నారు

బీజేపీ శ్రేణుల స్వచ్ఛభారత్ కార్యక్రమం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో సామాజిక న్యాయ వారోత్సవాలలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించారు. బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి అక్రమాలను వైఫల్యాలను ఎత్తిచూపితే జైళ్ళ పాలు చేస్తున్నదని అన్నారు. లిక్కర్ స్కాములు, పేపర్స్ స్కాంములు, కాళేశ్వరం ప్రాజెక్టు లలో కమిషన్ కమిషనర్ల స్కాములు మీద ఆధారపడి రాష్ట్ర ప్రభుత్వం పాలన చేస్తుందని అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విద్యార్థుల పక్షాన నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తుంటే కుట్రపూరితంగా వ్యవరిస్తున్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనను అవినీతి పాలనలో అంతం చేయడానికి బీజేపీ పోరాటం ఆగదని అన్నారు. రాబోయే రోజులలో తెలంగాణలో కాషాయపు జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, ములుగు నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, ములుగు మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లూరు మహేందర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుమ్మడి వెల్లి లక్ష్మణ్ జిల్లా కార్యదర్శి కళ్లెపు ప్రవీణ్, జిల్లా కార్యదర్శి బోజ్జ సిద్ధార్థ , బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా యోగా

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామ సబ్ సెంటర్‌లో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మసూక్ హలీ, అసిస్టెంట్ సత్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బందికి యోగా నిర్వహించారు. అనంతరం డ్రై డే నిర్వహించి నిల్వ నీటిని పారబోసి ప్రజలకుఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఆరోగ్య సిబ్బంది, కనకదుర్గ శైలజ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ,కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

బంజారాహిల్స్ లోని మంత్రుల క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో శుక్రవారం మండలం లోని ధర్మగడ్డ తండా గ్రామానికి చెందిన బీజేపీ మోర్చా కిసాన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నల్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూక్యా వెంకటేశ్వర్లు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ధర్మగడ్డ తండ సర్పంచ్ గుగులోతు సునీత,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భూక్యా జనార్ధన్,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్,బీఆర్ఎస్ నాయకులు నల్ల యాదగిరి, గుగులోతు ఆంజనేయులు, సైదులు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



అధైర్య పడకండి పార్టీ అండగా ఉంటుంది

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండలం ఎడ్లపల్లి గ్రామానికి చెందిన భూక్యా రాజు నాయక్, కొండంపేట గ్రామానికి చెందిన శనిగరం లక్ష్మి ఇటీవల మృతి చెందారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గం ఇన్‌చార్జి పుట్ట మధుకర్, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినిరాకేష్ ఆదేశానుసారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. అధైర్య పడవద్దు, బీఆర్ఎస్ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ మల్కా సూర్యప్రకాష్‌రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోనే శ్రీనివాసరావు, సర్పంచ్ అడ్డురి కుమారస్వామి, నాయకులు కోట రవిగౌడ్, వాల యాదగిరిరావు, గట్టయ్య పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని ఏసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరం, రాపల్లి కోట, బెగ్లూర్‌లో పాస్టర్స్ జోసెఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహదేవపూర్ చర్చిలో పాస్టర్ చందు, మండల ప్రధాన కార్యదర్శి లింగాల రామయ్య, బెగులూరు, ఎనకపల్లి, అంబటిపల్లి పెద్దంపేట సూరారం బ్రాహ్మణపల్లి, ఎస్సీ కాలనీ, తదితర చర్చిలలోనూ గుడ్ ఫ్రైడే నిర్వహించారు. సంఘ పెద్దలు, పలు గ్రామాల విశ్వాసులు, జీసస్ లవ్స్ ప్రేయర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

జక్కు రాకేష్ ఘన నివాళి

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి జగన్ గురువారం రోడ్డు ప్రమాదం లో మరణించాడు. శుక్రవారం బాధిత కుటుంబీకులను బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జక్కు రాకేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయం చేసి మనోధైర్యాన్నిచ్చీరు. సర్పంచ్ శ్రీపతి బాపుటిఆర్ఎస్ మండల , యూత్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

నేటి దీక్ష వాయిదా...

నవతెలంగాణ-మహదేవపూర్

రాహుల్ గాంధీపై అనర్హత వేటుపై నిరసనగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో సీఎల్పీ నేత బట్టి విక్రమార్క నేడు చేపట్టబోయే ఒకరోజు సత్యాగ్రహ దీక్ష అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు కోట రాజబాబు ప్రకటనలో తెలిపారు. మళ్ళీ ఎప్పుడు అనేది త్వరలో వెల్లడిస్తామని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి తెలిపినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు గమనించి సహకరించాలన్నారు.

నేడు చలో హైదరాబాద్‌కు తరలిరండి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రధాని నరేంద్ర మోడీ నేడు హైదరాబాద్ స్టేడియంకు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంకు రాబోతున్నారని, అధికారిక కార్యక్రమం కావడంతో పెద్ద ఎత్తున హాజరుకావాలని బీజేపీ మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంకు వందే భారత్ రైలు ప్రారంభోత్సవంతో పాటు పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సమావేశంలో మాట్లాడతారని ఇందుకు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలనుండి చలో హైదరాబాద్ కు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. నాయకులు పెండం నాగేష్, జూకంటి గణేష్, బందారం మహేష్, చిమ్ముల నరేందర్ రెడ్డి, ఉమెంతల మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు

ములుగు : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు విచ్చేస్తున్న క్రమంలో నేడు హైదరాబాదులో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్లాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలనతో కేసీఆర్ కుటుంబం బురదలో పడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, ప్రజలు కేసీఆర్ పాలనపై ఆగ్రహంతో ఉన్నారని, దోచుకున్న సొమ్మును కక్కించడంతోపాటు జైలుకు వెళ్లడం తప్ప మిగిలింది ఏమీలేదని అన్నారు. నాయకులు కారు పోతుల దేవేందర్ గౌడ్, జాటో ధరం సింగ్, తక్కల్లపల్లి సుమన్ రావు, గూడెపు సంతోష్, రెడ్డి సతీష్, రాసమల్ల కుమార్, దిగిని నీలయ్య, పెంచికాల నాగయ్య ,అజ్మీర రూప్సింగ్, తదితరులు ఉన్నారు.

కవులకు ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవ ఆహ్వానం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రానికి చెందిన కవి, కళాకారులు అంకాల సోమయ్య ,జోగు సుదర్శన్, జోగుసుధాకర్, చింత ప్రసాద్‌లకు ఈనెల 9,10 తేదీలలో తిరుపతి లోని మహతి ఆడిటోరియం నందు 48 గంటల పాటు నిర్విరామంగా నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని వారికి ఆహ్వానం పంపారు. తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ఆహ్వానం పంపిన కళావేదిక చైర్మన్ కత్తి మండ ప్రతాప్,కన్వీనర్ కొల్లి రమావతి,గుత్తా హరి సర్వోత్తమ నాయుడులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







పేపర్ లీకేజీకి ఉపాధ్యాయులను బాధ్యులను చేయవద్దు

నవతెలంగాణ-నెక్కొండ

పేపర్ లీకేజీకి ఉపాధ్యాయులను బాధ్యులుగా చేయడం సరైంది కాదని డిటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బానోతు జాన్‌నాయక్ అన్నారు. నెక్కొండలో డీటీఎఫ్ మండల బాధ్యులు భూక్యా బాలాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమలాపూర్ పాఠశాలలో హిందీ పేపర్ లీక్ కావడంలో సబియా ముదాహత్ అనే ఉపాధ్యాయురాలికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ముందస్తుగా వేసుకున్న పథకం ప్రకారమే కిటికీ వద్ద కూర్చున్న విద్యార్థి వల్లనే పేపర్ బయటకు వచ్చిందని దీనికి ప్రధానంగా భద్రతా వైఫల్యమే కారణమన్నారు. ఉపాధ్యాయురాలిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే డిటీఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్, జి. కుమారస్వామి, బి రాజు, జి స్వామి పాల్గొన్నారు.

లేబర్‌కార్డు కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట

లేబర్ కార్డు కలిగిన కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం, సిఎస్సి హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని శుక్రవారం సర్పంచ్ కందగట్ల రవి ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ వైద్య శిబిరంలో షుగర్ వ్యాధి, రక్తపోటు, ఊపిరితిత్తుల వ్యాధితో పాటు, 50 రకాల సమస్యలకు సంబంధించిన వ్యాధులకు రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, ఈసీజీ, కంటి పరీక్షలను ఆధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో పరీక్షలు నిర్వహించారు. లేబర్ కార్డు కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైద్య సిబ్బందికి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, సి ఎస్ ఎస్ సి హెల్త్ కేర్ వైద్య సిబ్బంది రాధిక, రవితేజ, సందీప్, గ్రామస్తులు దిడ్డి రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకులపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

ఎంసీపీఐయూ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్



నవతెలంగాణ-మట్టెవాడ

టిఎస్పిఎస్సి రాత పరీక్షతోపాటు పదవ తరగతి పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని ఎంసీపీఐయూ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అండర్ బ్రిడ్జి వద్ద నున్న ఓంకార్ భవన్‌లో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లెమురళి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణ దగాపడ్డ తెలంగాణగా అయిందని నిరుద్యోగుల ఆశలతో ప్రభుత్వం ఆటలాడుకుంటుందన్నారు. 2014 నుంచి ప్రతి నోటిఫికేషన్‌లో నిరుద్యోగులు పరీక్షలకు రిపేరు అవుతూనే వస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఒక్క శాఖలో కూడా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని మం డిపడ్డారు. 2018 వరకు పోలీస్ శాఖలో 29, వేలు ఇతరశాఖలో 36 వేల ఉ ద్యోగాలతో పాటు ఇటీవల ప్రకటించిన 67 వేల ఉ ద్యోగాలతో మొత్తం 94 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తా మంటూ ప్రగల్బాలు పలికి అనేక శాఖలకు నోటిఫికేష న్లు ఇస్తూ ప్రిపేర్‌అయిన నిరుద్యోగులను నిరుత్సాహ పరిచేల పథకం ప్రకారం టిఎస్పిఎస్‌లో పరీక్ష పత్రా న్ని లీకేజీ చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడు కుంటున్నారని ఆరోపించారు. 30 లక్షల మంది నిరు ద్యోగులు పేపర్ లీకేజీల కారణంగా నష్టపోయారని దీనికి పూర్తిబాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. ఈనెల3న జరిగిన పదవతరగతి పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన మొదటి రోజే తాండూర్లో తెలుగు పేపర్ లీకేజీ కావడం రెండవరోజు వరంగల్లో హిందీపేపర్ లీకేజీ కావడం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని ఇది కావాలనే ప్రభుత్వం, ఉద్యోగులు చేస్తున్న కుట్రగా కనిపిస్తుందన్నారు.

రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుతోపాటు నిరుద్యోగుల జీవితాలను నాశనం చేయడం కోసమే ఇలాంటి దారుణాలకు పాటుపడుతున్నట్టు కనిపిస్తుందని అన్నారు.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం తీసుకొచ్చి పుస్తకాలలో మత గ్రంథాలను చేర్చి మతాన్నిపెంచి పోషించాలని చూస్తున్నదని అందుకే జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవడానికి ఉద్యమించాలనిపిలుపునిచ్చారు. పెండింగ్‌లోఉన్నఫీజురీయింబర్స్‌మెంట్ రూ. 4వేలకోట్లు తక్షణమే విడుదల చేయాలని విద్య, వైద్యం,ఉపాధి రంగాలను నిర్వీర్యం చేసి ప్రజల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకు ంటుందని ఆవేదన చెందారు. చిత్తశుద్ధిఉంటే విద్యా రంగాన్ని బలోపేతంచేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి లీకేజీల బాధ్యులను సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి శిక్షించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర కోశాధికారి పోతుగంటి కాశి రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, ఏఐసిటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారి చిరంజీవి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బండారి చిరంజీవి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు జన్ను రమేష్, భాను, పిట్టల సాయికుమార్, గడ్డం రాజు, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జెండా రెపరెపలాడితే అందరికీ గౌరవం

మోడీ అంటే కేడీ... బీజేపీ అంటే ఫేక్ ముచ్చట్లు

శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

గులాబీ జెండా రెపరెపలాడితే అందరికీ గౌరవంగా ఉంటుందని కవి, రచయిత, శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కళ్యాణి ఫంక్షన్‌హాల్లో జరిగిన 51, 52, 59 డివిజన్ల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ అంటే మన కుటుంబం అని ఆత్మీయ సమ్మేళనంలో అందరంమనస్ఫూర్తిగా ఉన్నది ఉన్నట్లు మాట్లాడుకుందామన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం,బలగం అన్నారు. మోదీ ప్రతిపక్షాలపై అక్రమకేసులు పెట్టి ఈడీ, సీబీఐలతో దాడులు చేయిస్తున్నాడని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలు పేపర్ లీక్ వీరులు అని ఎద్దేవా చేశారు. పద్దెనిమిది బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అనేక సార్లు పరీక్ష పేపర్లు లీకైన సంఘటనలు మనం చూస్తున్నామని అన్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి మోదీ రాష్ట్రం గుజరాత్ లో ఇప్పటికి పదిసార్లు పేపర్లు లీకైన ఘటనలున్నాయని వివరించారు. మోదీ అంటేకేడీ బీజేపీ అంటే ఫేక్ ముచ్చట్లని ఘాటూగా విమర్శించారు. ప్రతిపక్షాలకు వచ్చేవి ఈడీ సమన్లు కాదు మోదీ సమన్లు అని తెలిపారు. ప్రతిపక్ష నాయకులపై ఎన్ని అక్రమ కేసులెట్టిన బీజేపీని పాతాళంలోకి పోయేలా బొందపెట్టేది బీఆర్ఎస్‌యేనని బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలేనని తెలిపారు. కాంగ్రెస్‌కు క్యాడర్ లేదని, బీజేపీకి లీడర్‌లేరని, టీడీపీకి అసలు ఇక్కడ స్థానమే లేదన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ అని ఘంటాపథంగా తెలిపారు. తెలంగాణకు శ్రీరామరక్ష కేసీఆర్ నాయకత్వమే అని అన్నారు. ఢిల్లీలోని బీజేపోళ్లకు సోయిలేదు గల్లీలో ఉన్న బీజేపోళ్లకు తెలివిలేదని విమర్శించారు. బండి సంజయ్ ఏమి మాట్లాడతాడో ఆయనకే తెల్వదని, ఆయన్ని సీరియస్‌గా తీస్కోవద్దని ఆ పార్టీ నేత ఎంపీ అరవింద్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. బీజే పోళ్ల మధ్యనే క్లారిటీలేదు వీళ్ల ప్రజలకు ఏమి చేస్తా రు వీళ్ల తెలంగాణను ఏం ఉద్ధరిస్తారని విమర్శించారు.


బీజేపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బీఆర్ఎస్ శ్రేణులు తీసుకెళ్లాలని సూచించారు. పార్టీకోసం నిజాయితీగా పనిచేస్తే పదవులు వాటంతట అవేవస్తాయని తెలిపారు. పార్టీ అంటే తల్లిలాంటిదని, తల్లిని కాపాడుకోవడం మనందరి బాధ్యతగా పేర్కొన్నారు. పార్టీ బాగుంటేనే మనం బాగుంటామని, పార్టీ అధికారంలో ఉంటే అందరికి పదవులు వస్తాయన్నారు.

ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు గుండె మీద చేయివేసి ఒకసారి ఆలోచించాలి అని నాడు తెలంగాణ ఎట్లుండే, నేడు తెలంగాణ ఎట్లుంది, ఒకవైపు సంక్షేమం-మరోవైపుఅభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగా ణలో అమలు చేస్తున్నారని మాట్లాడుతూ మొదట సీఎం కేసీఆర్ సందేశాన్ని కార్యకర్తలకు చదివి వినిపించారు. అనంతరం మాట్లాడుతూఏప్రిల్ 14న దేశంలోనే అతిపెద్ద 125అడుగులఅంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఆవిష్కరించనున్న నేపథ్యంలో ఆరోజున జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు.

ఏప్రిల్ 25వరకు డివిజన్‌స్థాయిలో వివిధ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 30న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామాల్లో పల్లెల్లో అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని అన్నారు. మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. అదే విధంగా కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జూన్ 2న రాష్ట్రావతరణ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, మర్రి యాదవ రెడ్డి, తాళ్లపల్లి జనార్దన్‌గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు న్యాయం వైపు నిలబడాలి

వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్




నవతెలంగాణ-హనుమకొండ

న్యాయవాదులు న్యాయంవైపు నిలబడాలని హన్మకొండ బాలసముద్రంలోని చిల్డ్రన్స్ పార్క్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. బాలసముద్రంలోనిచిల్డ్రన్స్‌పార్క్‌లోశుక్రవారం నూతనంగా ఎన్నికైన హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో న్యాయవాదుల పాత్ర కీలకమని తెలిపారు. న్యాయవాదులు న్యాయంవైపు నిలబడి మంచిని బతికించాలన్నారు. పేదవారికి న్యాయం జరిగేలా చూడాలనికోరారు. అనంతరం శ్యాం సుందర్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ కమల మనోహర్, శ్రీరామ్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ పెరుమాండ్ల సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, పెరుమాండ్ల వెంకట్, అమత రావు, రవి, హరికష్ణ, భద్రు నాయక్, రవి కుమార్, ఎం శ్రీనివాస్, చంద్రబాబు, వాకర్స్ పాల్గొన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

నవతెలంగాణ-నల్లబెల్లి




భార్య కాపురానికి రావడంలేదని మనస్థాపంతో మొద్దు అనిల్ అనేవ్యక్తి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, ఎస్ఐ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన మొద్దు ఎల్లయ్య కుమారుడు అనిల్‌కు నల్లబెల్లికి చెందిన లతతో వివాహం జరిపించారు. వీరి వైవాహిక జీవితంలో ఇద్దరు పిల్లలు కలిగారు. సంసారం సాఫీగా సాగుతున్న క్రమంలో ఏర్పడిన చిన్న తగాదాలతో లత పుట్టింటికి వెళ్లికాపురానికి రావడం లేదు. దీంతో అనిల్ గురువారం ఉదయం నల్లబెల్లిలోని అత్తగారింటికి వెళ్లి భార్యను కాపురానికి రావలసిందిగా కోరడంతో లత నిరాకరించింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన అనిల్ రోడ్డుపైకి వచ్చి తనవెంట తెచ్చుకున్న పురుగుల మందును సేవించాడు.

గమనించిన స్థానికులు వెంటనే చికిత్సనిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌నాయక్ తెలిపారు.

పూలే, అంబేద్కర్ యువజన కమిటీ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నర్సంపేట



అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణంలోని రాజీవ్ నగర్‌కు చెందిన గన్నారపు వినోద్‌కుమార్ అనే వ్యక్తికి పూలే, అంబేద్కర్ యువజన కమిటీ ఆర్థిక సహాయం చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. 23వార్డులో వినోద్‌కుమార్ అనే నిరుపేద కుటుంబానికి చెందినవ్యక్తి పక్షవాతంతో నిస్సహాయస్థితిలో ఉండగా పూలే, అంబేద్కర్‌యుజనకమిటీ బృందం అతని ఇంటిని సందర్శించి పరామర్శించారు. రూ.31 వేల ఆర్థిక సహాయం అందజేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన 'పే బ్యాక్ టూ ది సొసైటీ' అనే నినాద స్ఫూర్తితో సహాయాన్ని అందించామని కమిటీ బాధ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బానాల ఇందిర, వేల్పుగొండ పద్మ రాజు, దళిత సంఘాల నాయకులు కల్లెపెల్లి ప్రణయదీప్, గుంటి వీర ప్రకాష్, కోట డేవిడ్, తడుగుల విజయ్, కొమ్ముక కర్ణాకర్, మాదాసి సదానందం, వేల్పుగొండ రాజు, బానాల శ్రీనివాస్, కమిటీ అధ్యక్షులు పడిశాల స్వామి, కోశాధికారి తడుగుల శేఖర్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం : ఎమ్మెల్యే ధర్మారెడ్డి



నవతెలంగాణ-సంగెం

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివద్ధి చెందడానికి సీఎం కేసీఆర్ విజన్ కారణమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం గీసుగొండ మండలం ఊకల్ గ్రామశివారులోని ఎంఎస్ఆర్ గార్డెన్స్‌లో సంగెం మండల సంగెం,తిమ్మాపూర్, ఎల్గూర్ రంగంపేట, నర్సనగర్, బిక్కోజునాయక్ తండా, ఏల్గూర్ స్టేషన్, గాంధీనగర్, కొత్తగూడెం, సొమ్లా తండా, తీగరాజుపల్లి గ్రామాల నాయకులతో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపైందని పేర్కొన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్రామాల్లో చర్చ జరపాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ ఎజెండా అని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ములుగు సాగర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, యువ నాయకుడు పురుషోత్తం, ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వరంగ సంస్థలను కట్టబెడుతున్న కేంద్రం



నవతెలంగాణ-శాయంపేట

కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, ఎల్ఐసి, సింగరేణిలను ప్రైవేటీకరి స్తూ ఆదాని,అంబానీలాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావు ధ్వజమెత్తారు. మండలంలోని సూర్యనాయక్‌పల్లి, కాట్రపల్లి, సాదోనిపల్లి,రాజుపల్లి,పత్తిపాక, హుస్సేన్‌పల్లి గ్రామాలలో శుక్రవారం హాత్ సే హాత్ జోడో పాదయాత్ర మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన కొనసాగగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలం భిస్తున్న ప్రజావ్యతి రేక విధానాలను ఎండగడుతూ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టారు. అనంతరం రోడ్‌షోలో మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో నియంతపాలన కొనసాగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపిస్తే నిరుపేదలకు రూ.500 లకే వంటగ్యాస్‌సిలిండర్లు అందజేస్తామని, ఇండ్లు లేని నిరుపేదలకు సొంత ఇల్లు కట్టుకునేందు కు రూ.5లక్షలు ఇస్తామని తెలిపారు.

స్థానిక ఎమ్మెల్యే అవినీతి అక్రమాలు, భూకబ్జాలు మితిమీరిపోతున్నాయనివిమర్శించారు. భూపాలపల్లి జిల్లాకేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పబ్లిక్‌కార్నర్ మీటిం గుకు అశేష ప్రజానీకం హాజరుకాగా, ఓర్వలేని అధికారపార్టీ కార్యకర్తలు టమాటాలు, కోడిగుడ్లు, బీరు సీసాలతో దాడిచేయించారన్నారు. ఈ దాడిని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికలలో అక్రమ సంపాదన ఎంత ఖర్చుపెట్టినా ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలుఎప్పుడు వచ్చినాభూపాలపల్లిలో కాంగ్రెస్‌జెండాఎగరవేయడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలలో గెలిపిస్తే జయశంకర్ భూపాలపల్లిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈయాత్రలో భూపాలపల్లి అసెంబ్లీ కో-ఆర్డినేటర్ మార్క విజయ్‌గౌడ్, నాయకులు మారపల్లి ంవీందర్, చిందంరవి, నిమ్మల రమేష్, దుబాసి కృష్ణమూర్తి, ఎండి.వలిహైదర్, కట్టయ్య, నాగరాజు, విష్ణు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

నగరంతో సమానంగా విలీన గ్రామాల అభివృద్ధి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరానితో సమానంగా విలీన గ్రామాల అభివద్ధి చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని ఆరేపల్లిలో పలు అభివద్ధి పనులకు ఎమ్మెల్యే రమేష్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరేపల్లి లోని రామాలయం సిసి రోడ్, సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ. 60 లక్షలు, అలాగే గౌడ కాలనీలో సిసి రోడ్డు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ.35 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. విలీన గ్రామాల అభివద్ధికి ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేసామని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో అభివద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను షిభారాణి అనిల్, పిఏసిఎస్ చైర్మన ఇట్యాల హరికష్ణ, డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, నాయకులు బుద్దె వెంకన్న, బుద్దె శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

'లీడ్' గ్రంథాలయాల సేవలు వెలకట్టలేనివి

నెదర్లాండ్స్ దేశస్థురాలు రీత్




నవతెలంగాణ-నర్సంపేట

లీడ్ గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతగానో ఉపయోగపడుతుండడం అభినందనీయమని నెదర్లాండ్ దేశానికి చెందిన రీత్ అన్నారు. గ్రంథాలయాల నిర్వహణ రంగంలో విశేష అనుభవం ఉన్న విదేశీయురాలు, నెదర్లాండ్స్ దేశానికి చెందిన రీత్ లీడ్ గ్రంథాలయాన్ని సందర్శించారు. లీడ్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ గ్రామీణ గ్రంథాల యాలను తెల్సుకున్నారు. లీడ్ సంచార గ్రంథాలయం పట్ల తన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు, సామాజిక స్పృహ, పర్యావరణ స్పృహ కల్గించే వివిధ పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులను విశ్వ మానవులుగా తీర్చిదిద్దే క్రమంలో తల్లిదండ్రులు, సమాజం,ఉపాధ్యాయులు అందరిపాత్ర ఉండాలని అభిప్రాయపడ్డారు. హైదరాబాదులోని స్నేహితుల ద్వారా లీడ్ వ్యవస్థాకుడు రవికుమార్ సేవలను తెలుసుకున్నానని గ్రామీణ విద్యార్థులకు తాను నిస్వార్థంగా సేవలు అందిస్తూ ఎందరికో ఆదర్శమని అన్నారు. ప్రతి ఊరిలో ఒకగ్రంథాలయం ఉండేలా చూసుకోవాలని అది అన్ని రకాల పరివర్తనకు కేంద్రంగా కావాలని ఆవిడ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, లీడ్ గ్రంథాలయాల వ్యవస్థాకులు కాసుల రవికుమార్, శోభారాణి దంపతులు రీత్‌ని ఘనంగా సన్మానించారు.

బండి సంజయ్‌కి బెయిలు పభుత్వానికి చెంపపెట్టు

నవతెలంగాణ-ఆత్మకూర్



అవినీతి అక్రమాల పై ప్రశ్నించే గోతుకలను అణిచివేయాలని చూస్తే మీ అంతం తప్పదంటూ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గూడెప్పాడ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రజలపక్షాన నిలబడిరాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వ బండారాన్ని బయటపెడుతున్న బండి సంజయ్‌ని అక్రమంగా కేసుల్లో ఇరికించి తమతప్పును కప్పి పుచ్చుకోవాలని చూస్తున్న ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. అక్రమంగా కేసులో బండి సంజయ్ ని ఇరికిస్తే కోర్టు గుర్తించి వెంటనే బేలు మంజూరు చేసిందని అన్నారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షలు ఇర్సడ్ల సదానందం, జిల్లాప్రధాన కార్యదర్శి జయంతి లాల్, బీజేపీ జిల్లా నాయకులు వెల్దె సదానందం, జిట్టే మధు,ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి,బీజేవైఎం మండల అధ్యక్షలు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బండి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుండి గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-కమలాపూర్



తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం మండలంలోని శనిగరం గ్రామంలో పంజాల శ్రీధర్ గౌడ్ వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడడంతో తీవ్రగాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఎంజిఎం హాస్పిటల్‌కు 108లో తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

బోరుబావి యజమానిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-దుగ్గొండి

వాల్టా చట్టానికి విరుద్ధంగా నిర్మించిన బోరువావి యజమానిపై చట్టమైన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయంచేయాలని మండలంలోని చంద్రయ్యపల్లెకు చెందిన బాధిత రైతు ఆవాల రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మల్లంపల్లికి చెందిన అర్షం రాజయ్య వాల్టా చట్టానికి వ్యతిరేకంగా రవీందర్‌రెడ్డి వ్యవసాయ బావి పక్కనే, నిబంధనలకు విరుద్ధంగా రెండేళ్ల క్రితం రాత్రికి రాత్రే బోరు బావి తవ్వించాడు. వెంటనే మరుసటిరోజు అప్పటి తహసిల్దార్‌కు ఫిర్యాదు చేయగా పరిశీలించి బోరు బావిని సీజ్ చేశాడు. కొద్ది రోజులు గడిచిన తర్వాత తహసిల్దార్ బదిలీ కాగానే బోరును నడిపించాడు. ప్రస్తుత ఎమ్మార్వోకు దరఖాస్తు చేయగా పరిశీలించిన తహసిల్దార్ సంపత్‌కుమార్ బోరును సీజ్ చేశారని వివరించారు. గురువారం రాత్రి సీజ్ చేసిన బోరును రాజయ్య మరల ఓపెన్ చేసి నడుపుతున్నాడని, ఉన్నతాధికారులు స్పందించి, చట్టపరమైన చర్యలు తీసుకుని, బోరుబావిని శాశ్వతంగా పూడ్చి వేసి తనకు న్యాయం చేయాలని రవీందర్ రెడ్డి కోరారు.

పద్మశాలీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

పద్మశాలీలు ఐక్యంగాఉండి ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని సంఘం జిల్లాఅధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన పద్మశాలి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పద్మశాలి జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యద ర్శి పాసికంటి రాజేంద్రప్రసాద్ హాజరైమాట్లాడారు. మండల కేంద్రానికి రాష్ట్ర బైలా ప్రకారంగా మండలకమిటీకి 10 సభ్యత్వనమోదు, మండలంలోని ప్రతి గ్రామానికి అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి పద్మశాలి ప్రజాప్రతినిధులు అందరి చేత సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ ఇరసడ్ల సదానందం, మండల కమిటీ ఉపాధ్యక్షుడు పాపని రవీందర్, జిల్లాకార్యవర్గసభ్యులు వి.సదానందం, గ్రామ అధ్యక్షుడు వడ్డేపల్లి వేణుగోపాల్, బూర రాజేందర్, చిమ్మని బిక్షపతి,మార్త రంజిత్, ఇరసడ్ల కుమార్, అల్వాల రవి, బలబద్ర కిషోర్, కొంపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

శివాజీని పరామర్శించిన ఆరె కులస్తులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శెట్టిపల్లి శివాజీపై దుండగులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఆయన తీవ్రగాయాలతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనను ఆరేకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుడితాడి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సుకినే సుధాకర్ రావు, హింగే భాస్కర్, అంబీరు శ్రీనివాస్, తదితరులు పరామర్శించారు. అనంతరం రాజు మాట్లాడుతూ, శెట్టిపల్లి శివాజీపై దాడిచేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ఆరేకుల సంక్షేమ సంఘం నాయకులందరూ, కలిసి కేటీఆర్, మంత్రులను కలిసి విన్నవించారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
4
శనివారం 8 ఏప్రిల్ 2023







ఈద్గా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే శంకర్‌నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

ముస్లిం రంజాన్ పండుగ సందర్భంగా ప్రార్థనలు చేసుకునే ఈద్గాను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సందర్శించారు శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ముస్లింలు ఈద్గాను సందర్శించి సమస్యలు ఎమ్మెల్యేకు విన్నవించారు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఈదుగా మొత్తాన్ని పరిశీలించారు. తాగునీరు మరుగు రోడ్లు పరిశుభ్రత అంశాలను చర్చించారు. రంజాన్ పండుగ నాటికి ఈద్గా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

ఎస్ఐ తిరుపతికి సన్మానం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల నూతన ఎస్ఐగా బాధ్యతలను స్వీకరించిన ఎస్ఐ కోగిల తిరుపతిని కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బట్టు శ్రీను మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్యాలశివకుమార్ ,సోమేశ్వర్ ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీల కదలికలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-మహబూబాబాద్

మాజీల కదలికలపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించాలని మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్ర పవర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు శుక్రవారం ఏజెన్సీ ప్రాంతంలోని గూడూరు, కొత్తగూడ, గంగారాం పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు అధికారులతో , స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బం దితో, స్టేషన్ పరిధిలో క్రైమ్, శాంతి భద్రతల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా ఏనేరాలు జరుగుతున్నాయి, వాటిని తగ్గించడానికి పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారోఆరాతీశారు. నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు తెలియజేశారు. రాబోవు ఎన్నికల దష్ట్యా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో గస్తీ ఆదేశించారు . పాత నేరగాళ్లపై నిఘాఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చేయాలన్నారు.పోలీసు ప్రతి బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు

మాజీ మావోయిస్టు నాయకులపై ప్రత్యేక దష్టి పెట్టాలని, ఏజెన్సీ కొత్తగూడ గంగారం మండల పరిధిలో మావోయిస్టుల ఆచూకీ తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చే విధంగా ప్రజలతో సంబంధాలు పెంచుకోవాలని సూచించారు. ప్రతిగ్రామంపై నిఘా ఏర్పాటు చేసి, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వారిపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీఐ యాసిన్, ఎస్ఐ రాణా ప్రతాప్, కొత్తగూడ ఎస్ఐ నగేష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల కోసం దశలవారి ఆందోళన చేస్తాం

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ కట్టించి ఇవ్వడం, సొంత స్థలం ఉన్నవారికి మూడు లక్షల ప్రభుత్వ సహాయం మాటల వరకే పరిమితం అవుతుందని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ఆరోపించారు. శుక్రవారం స్థానిక ప్రజాపంద పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు.పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇల్లు లేని నిరుపేదలైన లబ్ధిదారులందరినీ గుర్తించడం కోసం పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19 వరకు గ్రామాలలో సర్వే చేయనున్నమాని అన్నారు.20వ తారీఖున అర్హుల, అర్హులైన పేదలతో మండల కేంద్రంలోఆందోళన, 23 వ తారీఖున జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి డబల్ బెడ్ రూమ్ పథకం పేరుతో ఇదిగో... అదిగో ఇస్తున్నాం అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. మీ సేవలో అప్లై చేసుకున్న అర్హుల అందరిని గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు సొంత స్థలం ఉన్న పేదలకు 5 లక్షల సహాయం చేయాలని రవి కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడం కోసం రాజకీయ డ్రామాలకు తెర తీశారని దీనిని ప్రజలు అర్థం చేసుకొని నిరసించాలని కోరారు. కార్పొరేటు బహుళజాతి కంపెనీలకు అప్పుల మాఫీ, వడ్డీ మాఫీ పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని రద్దు చేస్తున్నారని ఆరోపించారు.ఉచితాలు వద్దు అంటూ పేదల పట్ల కఠిన వైఖరి అనుసరిస్తే ఉద్యమాలు తప్పవు అని హెచ్చరించారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మండలాల్లో జరిగే సర్వే కార్యక్రమాలలో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని మండల, జిల్లా కేంద్రాల్లో జరిగే ఆందోళన కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో లబ్దిదారులు పాల్గొనిటట్టుగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, డివిజన్ నాయకులు ఇరుగు అనిల్, పైండ్ల యాకయ్య, కందాల రంగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రబీలో పంటల నమోదు తప్పనిసరి

నవతెలంగాణ-గార్ల

రబీలో పంటలు సాగు చేసిన రైతులు పంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. చత్రు నాయక్ అన్నారు. మండలం లోని బుద్ధారం గ్రామంలో పంటల నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల ద్వారా యాసంగి సీజన్ ఆన్ లైన్ లో నమోదు చేసిన పంటల నమోదు ఇచ్చి తత్వాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 16 మండలాలలో ప్రతి ఆదివారం ఒక మండలంలో 20 వ్యవసాయ క్షేత్రాలను వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు డి ఎ వో కు జిల్లా వ్యవసాయ అధికారి కేటాయిస్తారని పంట వివరాలు సరిగ్గా నమోదు చేశారా లేదా అనే వివరాలను క్రాఫ్ బుకింగ్ యాప్ లో సెల్ఫీ తీసి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ వానాకాలం యాసంగి సీజన్ లో నిర్వహించబడుతుందని ఇదే విధంగా మండల వ్యవసాయశాఖ అధికారులు, ఏ డి ఏ లకు వారానికి 40 క్షేత్రాలు కేటాయించబడతాయని దీని ద్వారా పంటల నమోదు ఖచ్చితత్వం తెలుస్తుందని ఎఇవో లు రైతులు సాగు చేసిన పంటలనే నమోదు చేసే అవకాశం ఉంటుందని ఈ పరిశీలన ద్వారా రైతులు తమ పంట వివరాలను సరిగా నమోదు చేసే విధంగా తోడ్పాటునిస్తుందని తెలిపారు.

పంట నమోదు చేయించకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలతో పాటు, ప్రకతి వైపరీత్యాల కారణంగా నష్టం జరిగితే రైతులకు ఎలాంటి పరిహారం రాదని, రైతులంతా రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఈ పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి కె. రామారావు, ఎఇవో ప్రశాంత్, రైతు ఆర్. వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

వత్తి ఏదైనా ప్రవత్తి మరేదైనా సామాజిక సేవ చేయడమే లక్ష్యంగా సాగుతున్నారు బీఆర్ఎస్ కేసముద్రం మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ .కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఉడుగుల ప్రభావతి మార్చి 29న మరణించగా వారి కుటుంబాన్ని సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మెన్ సమ్మయ్య గౌడ్ పరామర్శించి దశ దిన అవసరం నిమిత్తం ఒక క్వింటా బియ్యం అందజేసి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుబ్బాకుల వెంకన్న,ఉపసర్పంచ్ షేక్ బాలు షాహిద్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామారకొండ ప్రవీణ్, సామల నర్సయ్య, పెద్దగాని వెంకన్న,షేక్ ఖాదర్, గుణగంటి అశోక్ గౌడ్, ఎర్రంశెట్టి అశోక్ ,బిర్రు యుగేందర్, వాంకుడోత్ రాజా, మాజీ సర్పంచ్ కంకల ఐలయ్య, మాచర్ల కొమురయ్య, గంధం శ్రీను,నలమాస జగన్,నలమాస సాయి,గందసిరి వెంకన్న,నలమాస శంకర్, మాచర్ల మణి,శివ యాదవ్ ,నలమాస వెంకన్న,మహేష్,మాచర్ల గణేష్, నరేష్ లతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షలు నిర్వహించాలి

టీపీవైఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో ఏడాదికి రెండు పర్యాయాలు టెట్ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వం ఒక్కసారి కూడా నిర్వహించలేదని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మరపు పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం జూన్ 12న నిర్వహించిన టెట్ పరీక్ష రాసి ఇప్పటికీ సంవత్సరం పూర్తి అవుతున్న మూడు లక్షల మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఈడీ, బీఈడీ పూర్తి చేసుకుంటున్న మరో 3 లక్షల మంది అభ్యర్థులు టెట్ కోసం ఎదురు చూస్తున్నారని, ప్రస్తుతం వీరి సంఖ్య 6లక్షలకు చేరిందనారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం సంవత్సరానికి రెండు సార్లు టెట్ పరీక్ష నిర్వహించాలి, కానీ సంవత్సరం పూర్తి అయిన ఇంతవరకు ప్రభుత్వం ఒక్క సారి కూడా టెట్ పరీక్ష నిర్వహించలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టెట్ నిర్వహించకుండా డైరెక్టర్ గా టీఆర్టీ నోటిఫికేషన్, గురుకుల నోటిఫికేషన్ వేయడం వలన లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉన్నదన కావున రాష్ట్రంలోని టెట్ అభ్యర్థుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని గురుకుల నోటిఫికేషన్ రద్దు చేసి టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న 6 లక్షల మంది టెట్ అభ్యర్థులతో త్వరలో విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని పవన్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెట్ అభ్యర్థులు పాల్గొన్నారు.

మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట

మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో దశలవారీగా అన్ని అంతర్గత రోడ్లకు సిసి వేయిస్తానని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని 25వ వార్డు జగన్‌కాలనీలో రూ.18.99లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. 19వ వార్డులో మున్సిపల్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో స్థానిక రెడ్డి బజారులో సంజయ్ మలాని ఇంటి నుండి సిపిఐ కాలనీ వరకు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, స్థానిక కౌన్సిలర్ షేక్ ఫరీదా ఖలీల్, డౌలగర్ శంకర్, మార్నేని కిరణ్, జన్ను మహేందర్, అమీర్, చిట్యాల జనార్ధన్, డా. జగన్మోహన్ రావు, డా.వీరన్న, చిదిరాల శరత్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు ఎంపిక కోసం పరిశీలన

మహబూబాబాద్ మున్సిపాలిటీకి సీఎం కేసీఆర్ కేటాయించిన రూ.50 కోట్ల నిధులు ఖర్చు విషయమై శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలో 23,25,26 వార్డులలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ద్విచక్ర వాహనంపై పర్యటిస్తూ స్థలాలను పరిశీలించారు. ఒక్కొక్క వార్డుకు రూ.50 లక్షలు కేటాయించారు. ఆ పనుల ఖర్చు విషయమై పనులు ఎంపిక విషయం కోసం ఎమ్మెల్యే పర్యటన చేశారు. సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం కోసం కౌన్సిలర్లు స్థానిక ప్రజలతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ మారినేని శ్రీదేవిరఘు, మున్సిపల్ అధికారులు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

పూలే అంబేడ్కర్ సందేశ్ యాత్రలను జయప్రదం చేయండి

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహాత్ముల జయంతుల సందర్భంగా ఏప్రిల్ 10 నుండి 30 వరకు జరిగే జిల్లాస్థాయి పూలే అంబేద్కర్ సందేశ యాత్ర భారత రాజ్యాంగ రక్షణ యాత్ర పేరిట గ్రామాల్లో పర్యటనలు చేయనున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పెరుమాండ్ల జగన్నాథం భవన్లో చింత ఎల్లయ్య అధ్యక్షతన జిల్లా విస్తతస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయులను స్మరించుకుంటూ ఏప్రిల్ మాసమంతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్త ప్రజలకు వ్యతిరేకంగా ఉన్న మనుధర్మ శాస్త్రాన్ని భారత రాజ్యాంగం అని చెప్పడం దుర్మార్గమైన విషయం అన్నారు ప్రజలు ప్రజాతంత్ర వాదులు సామాజిక సంఘాలు ఖండించాలని పిలుపునిచ్చారు.

జిల్లా కార్యదర్శి రామ్మూర్తి మాట్లాడుతూ ఏప్రిల్ 11,14 మహనీయుల జయంతి సందర్భంగా జిల్లాలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు



సామాజిక స్పహ కలిగిన ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వామై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు మందుల యాకుబ్, డొనిక దర్గయ్య జిల్లా కమిటీ సభ్యులు చీపిరి యాకయ్య, మందుల మహేందర్, బెజ్జం ఐలేష్ రాము బిక్షం పులిపాక నాగరాజు చారు ఆజాద్ మచ్చ వెంకటేశ్వర్లు వెంకన్న చిలుక రాము పాల్గొన్నారు.

బాలాజీ తండాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

డిఎంఎఫ్ టి నిధుల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్

ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ



నవతెలంగాణ-గార్ల

ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, మాదారం స్టీల్ ప్లాంట్ డీఎంఎఫ్‌టి నిధులతో ఏజెన్సీ గ్రామమైన బాలాజీ తండాను అన్ని రంగాల్లో అభివద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియా అన్నారు. మండల పరిధిలోని బాలాజీ తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణంకు సర్పంచ్ రత్నావత్ శంకర్, ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్‌లతో కలిసి శుక్రవారం శంకుస్థాపన లు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ మాదారం స్టీల్ ప్లాంట్ డిస్ట్రిక్ట్ మినరల్ ట్రస్ట్ ఫండ్ నిధుల మంజూరుకోరకు సర్పంచ్ రత్నావత్ శంకర్‌తో కలిసి మానుకోట,ఖమ్మంజిల్లా కలెక్టర్‌లతో అనేకసార్లు కలిసి నిధులు మంజూరుకు వినతిపత్రాలు అందించినట్లు తెలిపారు.దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గడిచిన సంవత్సర కాలంకు సంబంధించి ఖనిజ వనరుల తరలింపు ద్వారా ప్రభావితం అవుతున్న గ్రామాల అభివృద్ధికి మానుకోట జిల్లా కలెక్టర్‌కు డిఎంఎఫ్‌టి నిధులు రూ.1.82 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ అవుతున్నట్లు తెలిపారు. ఈ నిధుల ద్వారా బాలాజీ తండాకు రూ.30 లక్షలనిధులు మంజూరు చేయడం జరిగిందని ఈ నిధుల ద్వారా గ్రామంలో సంపూర్ణంగా సిసి రోడ్ల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇదే పంచాయతీలో ఉన్న నగరం లో ఇటివల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో మినిరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మాదారం డోలోమైట్ డిఎంతో మాట్లాడడం జరిగిందని అన్నారు.డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా గ్రామంలో డ్రైయినేజీ లు,ఇతర మౌలిక సదుపాయాల కల్పన కు కషి చేస్తామని చెప్పారు. గతంలో తాను చేపట్టిన పల్లె నిద్ర పాదయాత్ర ద్వారా గ్రామానికి ఇచ్చిన హమీలను నెరవేర్చడానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.డిఎంఎఫ్‌టి నిధులు మంజూరు చేయించడానికి సర్పంచ్ శంకర్ చేసిన కృషిని ప్రశంసిస్తూ అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు భూక్య మోతీలాల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కార్యదర్శి పానుగంటి రాధాకష్ణ, గార్ల ఎంపిటీసీ శీలం శెట్టి రమేష్, మీగడ శ్రీనివాస్,ఎస్.నరసింహ,బి.లక్ష్మారెడ్డి, జె.రమేష్, బి.మురళీ, పి.వీరారెడ్డి, ఎల్.ఉమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బేబక్క జీవితం పేద ప్రజలకే అంకితం

న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని



నవతెలంగాణ-కొత్తగూడ

పేదవర్గాల ప్రజలకు ఎదురవుతున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి బేబక్క తన జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేస్తూ చనిపోయేంత వరకు జీవితాంతం కృషి చేశారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్రకమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం అధ్యక్షతన బేబక్క సంతాప సభ నిర్వహించారు. ఈ సంతపు సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మ బంధువుగా పీడిత ప్రజలపక్షాన అంతిమ శ్వాస దాకా అండగా నిలిచిన బేబక్క అడుగుజాడలు ఉద్యమ గుర్తులు మన అడవి పల్లెల్లో అడుగడుగునదర్శనమిస్తున్నా యన్నారు. తల్లి తెలంగాణ పోరాట వీరనారి మల్లికాంబ వారసత్వాన్ని తమ్ముడు పాలడుగు కృష్ణ బలిదానాన్ని గుండెల నిండా నింపుకొని ప్రతిఘటన పోరాటపథంలో అవిశ్రాం తంగా పోరాడిందన్నారు. ఇప్పుడు కూడా తనుచనిపోయిన తనదేహాన్ని అందరిలా కాల్చకుండా వైద్య విద్యార్థులకు ఉపయోగపడాలని ముందస్తుగా నిర్ణయించుకున్న వీరవనిత బేబక్క అని కొనియాడారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలకుఅండగా నిలుస్తూ పోరాటాలు చేశారన్నారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో అనేక నిర్బంధాలను ఎదుర్కొని దోపిడీ పాలకవర్గ పార్టీలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ఏజెన్సీ ప్రజలకు భరోసా గా నిలిచారని కొనియాడారు. అనంతరం న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి రోజుకోతీరు మాటలతో కాలం వెలదీస్తున్నారని ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తున్నాయని ఇలాంటి తరుణంలో విప్లవ వీర వనిత బేబక్క అకాల మరణం విప్లవ పోరాటాలకు తీరని లోటన్నారు. బేబక్క ఆశయసాధనలో ప్రతి ఒక్కరూ పయణించాలని పిలుపునిచ్చారు.

ఈ సంతాప సభలో ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కష్ణ,న్యూ డెమోక్రసీ వరంగల్ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, మోకాళ్ళ మురళీకష్ణ, భూర్క వెంకటయ్య, పిఓడబ్లు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆగబోయిన నర్సక్క, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి యాదగిరి యుగంధర్, అధ్యక్షులు బూర్క బుచ్చిరాములు, మాజీ జడ్పీటీసీ సువర్ణపాక పుల్లక్క, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు జోగా రణధీర్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గజ్జ లింగన్న, నాయకులు కల్తి వెంకన్న,రాజమల్లు, పూర్ణ, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల నిర్వహణకు అడ్డుపడడం సరికాదు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో కొనసాగుతున్న ఇటుకబట్టీల పరిశ్రమల నిర్వహణకు అడ్డుపడడం సరికాదని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కు మార్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండల లంబాడీల ఐక్యవేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గంధంపల్లి, కొత్తపేట, నామాలపాడు గ్రామ పంచాయతీల పరిధిలో 40 యేళ్లకు పైగా ఇటుక బట్టి పరిశ్రమలు, పెంకు ఫ్యాక్టరీలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొని వేలాది మంది ప్రజలకు జీవనాధారాన్ని కలిగిస్తున్న విషయం అందరికీ తెలిసిందనని అన్నారు. 40 ఏళ్లుగా నడుస్తున్న ఈ పరిశ్రమల పై ఎప్పుడు లేని విధంగా క్రొత్త సమస్యలను చూపిస్తూ పరిశ్రమ నిర్వహణకు అడ్డుపడుతూ, పీసా కమిటీ, గ్రామ పెద్దలు అయినటువంటి దొర పటేల్, గ్రామ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఆమోదం పొందినటువంటి గ్రామ సభ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, కొందరు యువకులు లేని సమస్యలు చూపి స్తూ స్వార్థపూరిత ప్రయోజనాల కోసం విషపూరిత ప్రచారాలు చేస్తూ గ్రామంలోని పీసా కమిటీ మొబలైసర్, గ్రామ పెద్దలనూ, సహకార సంఘాల వారిని బెదిరిస్తున్నారన్నారన్నారు. గౌరవప్రదమైన గ్రామ ప్రజల, పీస కమిటీ తీర్మానాన్ని కాదంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనో, వేలాది మందికి జీవనాధారం అయినటువంటి పరిశ్రమలకు వచ్చిన సమస్యలను ప్రాంతీయంగా ఉన్న రాజకీయ నాయకులు మరియు అధికారులు కల్పించుకుని సమస్య తీవ్రతరం కాక ముందే పరిష్కరించాలని కోరారు.



ఈ సమావేశంలో మండల అధ్యక్షులు జర్పుల శ్రీను నాయక్, గౌరవ సలహాదారులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, నాగు నాయక్, రాజేష్ నాయక్, కిషన్ నాయక్, శ్రీకాంత్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

కార్మికోద్యమ నేత, సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణధీవే వర్ధంతి నుండి భారత రాజ్యాంగ నిర్మాత సామాజికోద్యమకారుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఈ నెల 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శుక్రవారం సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతులను నిర్వహించడంతోపాటు, కుల వివక్ష, అణిచివేత, దోపిడీ, మతోన్మాదానికి వ్యతిరేకంగా జిల్లాలో విస్తతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి మనువాద సిద్ధాంతాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, మనువాదాన్ని మట్టుబెట్టేందుకు ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక పోరాటాలు కూడ జమిలిగా నిర్వహిస్తామని తెలిపారు. అందులో భాగంగానే మహనీయుల జయంతులు, పాదయాత్ర, సెమినార్లు నిర్వహిస్తామని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, చింత మౌనిక, గుగులోత్ సరోజ, దాసరి మల్లేష్, వల్లాల వెంకన్న, కొండా ఉప్పలయ్య, వెలిశాల సుధాకర్, తోట శ్రీను, రాంబాబు, స్నేహబిందు, రుజన్య తదితరులు పాల్గొన్నారు

ఏజెన్సీ లో భారీ వర్షం

విరిగిపడిన కరెంట్ స్థంబాలు... లేచిపోయిన ఇంటి పై రేకులు

నవతెలంగాణ-కొత్తగూడ

శుక్రవారం కొత్తగూడ ఏజెన్సీ మండలం తో పాటు అన్ని గ్రామాల్లో ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సష్టించింది. మండలంలోని దుర్గారం లక్ష్మీపురం గ్రామం లో కరెంట్ స్థంబాలు విరిగిపడటం తో చుట్టుపక్కల గ్రామాలకు విద్యుత్ నిలిపివేసి మరమ్మత్తులు చేస్తున్నారు. లాడాయిగడ్డ, వేలుబెల్లి గ్రామాలలో ఇంటి పైకప్పు రేకులు లేచి కిందపడటం తో సుమారు పదికుటుంబాల ప్రజలు నిరాశ్రయులుగా మారారు. సంబంధిత అధికారులు స్పందించి సర్వే నిర్వహించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పెంచాలి

సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములను నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం భూములను పంపిణీ చేసే కార్యక్రమాన్ని తక్షణమే నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో ఉన్న 317 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూములు ఎర్రజెండాలు బాతే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలాలు లేకుండా నిరుపేదలు ఎంతో మంది ఉన్నారని వారు ఇంటి స్థలాలునిర్మాణం కోసం ప్రభుత్వ భూములను నిరుపేదలకు పంచనట్లయితే గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తారని అన్నారు 317 వ సర్వే నెంబర్లు పట్టాలు అయినా వారికి పోను మిగిలి ఉన్న భూమిని పేదలకు పని ఏర్పాటు చేయాలన్నారు సంబంధిత అధికారులు సర్వే నిర్వహించి హద్దులు నిర్వహించి మిగులు భూములను పేదలకు పంచాయతీ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు భూ కబ్జాదారులకు సంబంధిత అధికారులు సపోర్ట్ చేయడం వల్లనే ప్రభుత్వ భూములు పట్టాలుగా మారి పేదలకు అన్యాయం జరుగుతుందని అన్నారు ప్రభుత్వ భూములకు బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు గతంలో పట్టాలు చేసిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి తిరిగి అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు తోట నరసయ్య, పుల్లయ్య, భూక్య బిక్షపతి, జెల్లా వీరంకులు, ఏర్పుల ఉప్పలయ్య, బాణాల యాకయ్య, తూళ్ళ ఉపేందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.


క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్‌కు గ్రామాల్లో బలమైన క్యాడర్ ఉందని, పార్టీని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. శుక్రవారం ఎల్బీ తండా ఉపసర్పంచ్ జాటోత్ కండియా కుమారుడు లోకేష్ ప్రథమ వర్ధంతికి ఆయన హాజరై మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. పార్టీ కార్యక్రమాల ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యక ర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బీసు హరికష్ణ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, రెడ్డికుంట తండా సర్పంచ్ జగ్గా నాయక్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, వెంకట్రామయ్య, ఆవుల మహేష్, సీనియర్ నాయకులు వేణు, వెంకన్న, కొడగంటి యాకయ్య, అనపురం శ్రీను, అనపురం రాజు, ఆవుల మహేష్, కందుల దేవేందర్, బాలరాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..

ఇటీవల నైనాలలోగుండెపోటుతో మరణించిన ఆకుల మల్లేష్ కుటుంబాన్ని, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి పరామర్శించి ఆ కుటుంబానికి రూ.5వేలుఆర్థిక సహాయం చేశారు. అనంతరం పెరుమాండ్ల జగన్నాథం ట్రస్ట్ చైర్మన్ పెరుమాండ్ల జగన్ బాబు 25 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో నాయిని శ్రీ పాల్ రెడ్డి, జాగిరి యాకసాయిలు, నైనాల గ్రామస్తులు పాల్గొన్నారు.







రిజర్వాయర్‌లో శాశ్వత బోటింగ్‌కు ఏర్పాట్లు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం గుడిని శుక్రవారం తెలంగాణ టూరిజం బోటింగ్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలను, రిజర్వాయర్‌ను వారుపరిశీలించారు. తదుపరి వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారుఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు.భక్తులు నిరంతర దర్శనం చేసుకోవడం తో పాటు భక్తులకు బోటింగ్ పర్మినెంట్‌గా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణ చేయడానికి కుట్ర పన్నుతుందని, బిజెపి ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం నిర్వహించనున్న మహాధర్నాకార్యక్రమానికి మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొంటారని తెలిపారు.


ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులుగా కృష్ణ



నవతెలంగాణ-సంగెం

బీజేపీ మండల ఓబిసి మోర్చ మండల అధ్యక్షులుగా మండలంలోని తీగరాజుపల్లి గ్రామానికి చెందిన రంగరాజు కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి నియమాకపత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఓబిసి మోర్చగ్రామ కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ చౌకీధార్, తక్కలపల్లి వెంకటేశ్వరరావు, జక్క చేరాలు, రంగరాజు రాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలతోనే ఆర్థికాభివృద్ధి



నవతెలంగాణ-పర్వతగిరి

సహకార సంఘాల తోనే ఆర్థికాభివృద్ధి చేకూరుతుందని సహారా యూత్ అసోసియేషన్ పొదుపు సంఘం అధ్యక్షులు సూరినేని లక్ష్మణ్ రావు అన్నారు. మండలంలోని చింత నెక్కొండలో శుక్రవారం ఆ సంఘం 17 వసం తాలు పూర్తి చేసుకుని ముందస్తుగా 18 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహారా యూత్ అసోసియేషన్ పొదుపుసంఘాన్ని 2005 జూలైలో 25మందితో ప్రారంభించి చిన్న మొత్తాలలో పొదుపు చేసుకుంటూ సుమారు రూ.14 లక్షలకు పైగా పెద్ద మొత్తాలలో సభ్యుల కుటుంబ అవసరాల నిమిత్తం ఒకరికొకరం డబ్బులను సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే సభ్యుల అంగీకారం తోనే తాముచేసుకున్న పొదుపు మొత్తం లో కొంత మేరకు ప్రతీ సభ్యునికి ఒక్కంటికి 5గ్రాముల చొప్పున గోల్డ్ ను సంఘం గుర్తింపుగా ఆభరణాన్ని సంఘం కార్యవర్గ సభ్యుల చేతుల మీదుగా ప్రతీ సభ్యుడికి అందజేసినట్లు ఆయన తెలిపారు. అలాగే సంఘాన్ని సభ్యుల సహకారంతో దినదినాభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తూ ఆదర్శప్రాయంగా నిలిపేందుకు కషి చేస్తామని చెప్పారు. అనంతరం 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు సూరినేని సుధీర్ రావు, ఉపాధ్యక్షుడు తౌడోజు రమేష్, ప్రధాన కార్యదర్శి బొల్లం రవి,కోశాధికారి నల్లపు నరేందర్,ముఖ్య సలహాదారులు బోనాల సాంబయ్య, డాక్టర్ ముద్రబోయిన వాసు,ఆడిట్ కమిటీ సభ్యులు కుడికాల అశోక్, బత్తిని దేవేందర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్య రక్షణ ప్రతీఒక్కరి బాధ్యత

ఐఎంఏ వరంగల్ అధ్యక్షులు వద్దిరాజు రాకేష్



నవతెలంగాణ-మట్టెవాడ

ఎవరికి వారు తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని ఆరోగ్య సమాజమే అభివృద్ధికి నాందిఅని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వద్దిరాజురాకేష్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ వరంగల్‌బ్రాంచ్ ఆధ్వర్యంలో ఐఎంఏ హాల్ నుండి ఎంజీఎం సర్కిల్ వరకు వైద్యుల బృందం ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ చేసారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూనినాదాలు చేశారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేడు ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు తీవ్రఒత్తిడికి గురవుతూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడంలేదని ఆరోగ్య సంరక్షణ కుటుంబ సంరక్షణగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. చిన్న వయసులో గుండెపోటుతో మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతుందని ఇది పని ఒత్తిడి, మానసిక సంఘర్షణల కారణంగా జరుగుతున్నాయని ప్రతిఒక్కరూ గుండెరక్షణ కుటుంబసంరక్షణగా భావించాలని ప్రతి రోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ సనత్‌కుమార్, కోశాధికారి డాక్టర్ అజిత్ మహమ్మద్, డాక్టర్ డైరీ లక్ష్మీనారాయణ, డాక్టర్ సుధీర్ కుమార్ డాక్టర్ అశోక్ రెడ్డి, వైద్యుల బృందం పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-భీమదేవరపల్లి

అభివద్ధి సంక్షేమమే బీఆర్ఎస్‌పార్టీ ఎజెండా అని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ జన బలగం గల పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ కోసం నిరంతరం పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వా నికి చెడ్డ పేరు తేవడానికి బిజెపి నిరంతరం పాల్పడుతున్నదని అన్నారు. పేపర్ల లీకేజీలో బండి సంజయ్ ప్రధాన సూత్రధారుడని అర్థమవుతున్నదని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వంపై కావాలనే కుట్రలు, కుతంత్రాలతో ప్రభుత్వంపై నిందలు మోపుతున్నదని మండి పడ్డారు. కార్యకర్తలు బిజెపిచేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పీటీసీ వంగ రవి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మండల సురేందర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు మారంరెడ్డి కౌటిల్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశంకల్పించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో అదాలత్ సెంటర్ లో కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా అధ్యక్షులు మారంరెడ్డి కౌటిల్ రెడ్డి మాట్లాడారు. నిధులు, నియామకాలు, నీళ్ల పేరుతో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన సీఎం కెసిఆర్ నిరుద్యోగులకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. లికేజిలకు కేరఫ్ అడ్రస్ గా తెలంగాణ మారిందని ఆక్షేపించారు.ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇంచార్జి సుమిత్ గుప్తా, గ్రేటర్ వరంగల్ యూత్ ప్రసిడెంట్ నాగవెల్లి రజినీకాంత్, నెమలి పురి రఘు, శోభమ్మ, మసూద్, సునీత, కోమల, రమాదేవి, రాజు, రత్నం, విజయ్, సూరిబాబు, శ్రీకాంత్, డేవిడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



గిరిజన శాఖ మంత్రి రాజీనామా చేయాలి

న్యాయ పోరాట కమిటీ కన్వీనర్ జాటోత్ కిషన్‌నాయక్



నవతెలంగాణ-హన్మకొండ

డాక్టర్ ప్రీతి కేసుకు బాధ్యత వహించి తక్షణమే గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ రాజీనామా చేయాలని డాక్టర్ ప్రీతి న్యాయ పోరాట కమిటీ కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్ లో డాక్టర్ ప్రీతి న్యాయ పోరాట కమిటీ కన్వీనర్ ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో చదువుతున్న గిరిజన విద్యార్థిని మెడికో ప్రీతి చనిపోయి 40 రోజులు దాటుతున్న అసలు డాక్టర్ ప్రీతి మరణం హత్యనా? ఆత్మహత్యనా? అని ప్రభుత్వం నేటికీ నిగ్గు తేల్చకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని దీనికి బాధ్యత వహిస్తూ గిరిజనులకు న్యాయం చేయలేని గిరిజన మంత్రి తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు,

గత కొద్దిరోజుల క్రితం సిటీ పోలీస్ కమిషనర్ ప్రకటించిన టాక్సీకాలజీ రిపోర్టులో డాక్టర్ ప్రీతి శరీరంలో ఎలాంటి మత్తుపదార్థాలులేనట్టుగా చెప్పడం జరిగిందని కానీ వాస్తవానికి ఫిబ్రవరి 22న డాక్టర్ ప్రీతి ఎంజీఎం హాస్పిటల్‌లో అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు ప్రాథమిక చికిత్స అందించిన ఎంజీఎం డాక్టర్లు డాక్టర్ ప్రీతి శరీరంలో పెద్దమొత్తంలో మత్తు పదార్థాలు ఉన్నట్టు దీనితో శరీరంలోని ఆర్గాన్స్ అన్నీ కూడా దెబ్బతిన్నాయని తద్వారా కార్డియాక్ అరెస్ట్ అయినట్లు సీపీఆర్ ద్వారా తిరిగి గుండె ఫంక్షన్ చేయించినట్లుగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. డాక్టర్ ప్రీతి అనస్తీషియా ఇంజక్షన్ వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఎంజిఎం సిబ్బంది ధ్రువీకరించడం జరిగింది. ఆ తదుపరి నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం అందించినప్పుడు డాక్టర్ ప్రీతికి బ్లడ్ డయాలసిస్ చేసినట్లు కూడా నిమ్స్ వైద్యులు తాము విడుదల చేసిన హెల్త్ బులిటిన్ లో చెప్పారు. కానీ టాక్సికాలజీ రిపోర్టులో మత్తు పదార్థాలు లేవని రావడం అనేక అనుమానాలకు తావిస్తుంది కనుక డాక్టర్ ప్రీతి ఫిబ్రవరి 22న అపస్మారక స్థితిలో వెళ్లినప్పుడు ప్రాథమిక చికిత్స నిర్వహించిన ఎంజీఎం సిబ్బంది స్వీకరించిన బ్లడ్ షాంపిల్స్ తిరిగి పరీక్షిస్తే కచ్చితంగా వాస్తవాలు బయటికి రాక తప్పదు ఇంకా వైద్యపరమైన టువంటి రిపోర్టులు బహిర్గతం చేయకుండా జాప్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని. ముఖ్యంగా ర్యాగింగ్ నిరోధించడంలో వైఫల్యం చెందిన కెఎంసి హెచ్ ఓ డి మరియు ప్రిన్సిపాల్ మరియు ఎంజీఎం సూపర్డెంట్ ను ఎందుకు సస్పెండ్ చేయలేదు ప్రభుత్వం స్పష్టం చేయాలి, డాక్టర్ ప్రీతి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వము ఆ కుటుంబాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో కూడా ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

కేవలం గిరిజనురాలు అయినందున మాత్రమే గిరిజన వర్గం నుండి ఎమ్మెల్సీ అవకాశం పొంది గిరిజన కోటలో గిరిజన మంత్రిగా అధికారం చెలాయిస్తున్న సత్యవతి రాథోడ్ ఈసంఘటనను ఏ మాత్రం పట్టించుకోకపోవడం దురదష్టకరం కనుక గిరిజన విద్యార్థిని మరణం పై ఎలాంటి న్యాయం చేయలేని గిరిజన మంత్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేసి బయటికి రావాలని ఆ కుటుంబం తరపున ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో, ఎంఆర్‌పి ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంద కుమార్ మాదిగ ,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్‌నాయక్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ రాజు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ వీరన్న, టి యు ఎఫ్ కార్యదర్శి రమాదేవి, ట్రైబల్ డాక్టర్స్ ఫోరం ప్రతినిధి రతన్ సింగ్ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ అధికార ప్రతినిధి పోరిక ఉదయ్ సింగ్‌నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ సునీల్ నాయక్, జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకట్, ఎం ఆర్ పి ఎస్ కో కన్వీనర్ బిక్షపతి మాదిగ, శ్రీనివాస్ మాదిగ, గురుమిళ్ళ రాజు, బుఖ్య శ్రావణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా బీఆర్ఎస్

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటామని ఎల్లప్పుడూ బీ ఆర్ ఎస్ పార్టీ అండగా నిలుస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండలంలోని కమ్మలకుంట తండా గ్రామానికి చెందిన బానోత్ బాలాజీ ప్రమాదవశాత్తు మరణించారు. బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న బాలాజీ కి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును ఎమ్మెల్యే అరూరి రమేష్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులైన బానోత్ శ్రీలత కు అందజేశారు. ఈ సందర్భంగా క్రియాశీల సభ్యత్వం ద్వారా 2లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే అరూరి రమేష్ కు,సి ఎం కేసీఆర్ కేసీఆర్ కు బాధిత కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీలునాయక్ తండాకు చెందిన మైకు 1లక్ష రూపాయలు, ఏనుగల్లు గ్రామానికి చెందిన పులి ఎల్లా గౌడ్ కు 2లక్షల 50వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన మొత్తం 3లక్షల 50వేల రూపాయల విలువగల చెక్కును ఎమ్మెల్యే నేరుగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బానోత్ సింగులాల్,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, ఏ ఎం సి డైరెక్టర్ ఏకాంతం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయ సభ్యులతో ఎమ్మెల్యే అరూరి సమీక్ష

మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ మండల సమన్వయ కమిటీ సభ్యుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివద్ధి పనులపై,పెండింగ్ లో ఉన్న పనులపై మరియు పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే గ్రామాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాకతీయ టెక్స్‌టైల్ పార్కుకు బీఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలి



నవతెలంగాణ-సంగెం


కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పేరును నామకరణం చేయాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇనుగాల వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. టెక్స్ టైల్ పార్కును సందర్శించి అక్కడ జరిగే పనులను ఆరా తీసిన అనంతరం పార్కులో ఏర్పాటు చేసిన కంపెనీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూకాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పేరిట గీసుకొండ మండలంలో నిర్మిస్తున్న ఈ పార్కుకు భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పేరుని నామకరణం చేయాలని కాంగ్రెస్‌పక్షాన డిమాండ్ చేశారు. భూనిర్వాసితులకు ఒక్కొక్కరికి 100 గజాల చొప్పున ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్థలానికి (కాలనీకి) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరుని పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిల్లల దుస్తులు తయారు చేసే కేరళకు చెందిన కిటెక్స్ వస్త్ర పరిశ్రమలో ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని కేరళలోలాగా వేరే ప్రదేశాల వారికి ఉద్యోగాలు ఇవ్వొద్దని ఈసందర్భంగాయం త్రాంగాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రీసైకిల్ ఫిలమెంట్ నూలు, రీసైకిల్ పాలిస్టర్ చిప్‌లను తయారు చేసే గణేష్ ఎకోపెట్ పరిశ్రమ, పెట్‌ఫ్లేక్స్, పాలీప్రొఫైలిన్ ఫైబర్‌లను తయారు చేసే గణేష్ ఎకోటెక్ పరిశ్రమల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమా దం ఉన్నందున తగిన ప్రమాణాలను పాటించి పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భారతీయ కార్మిక చట్టం ప్రకారం కంపెనీలు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనంతోపాటు రోజుకు 9 గంటలు విరామంతో సహా చెల్లించాలని, అలాగే మహిళలకు మెటర్నిటీ బెనిఫిట్ చట్టం, 2017 ప్రతికంపెనీలోని మహిళా ఉద్యోగులకు 6 నెలల విలువైన పూర్తి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులుకల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాధవరెడ్డి, మండల నాయకులు చాడ కొమురారెడ్డి, కొండేటి కొమురారెడ్డి, ఓరాజు, మాజీ ఎంపీపీ బొమ్మల కట్టయ్య, యూత్ నాయకులు అనిల్ యాదవ్,పులి సాంబయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే







నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలం కేంద్రంలో మేరిమాత దేవాలయం ఆధ్వర్యంలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే నిర్వహించారు. ప్రభువును శిలువ వేసి కొరడా దెబ్బలు కొడుతూ సాగిన ప్రదర్శన పాలకులు హింసించిన ఘట్టాలు కంటతడి పెట్టించాయి. సిలువయాత్రలో ఆత్మకూరు మేరిమాత దేవాలయ విచారణ గ్రామాల క్రైస్తవులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..లోక పాపాల పరిహారం కోసం యేసు ప్రభువు తనను తాను ఆత్మార్పణం చేసుకున్నారని క్రైస్తవులు తెలిపారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని చెన్నారావుపేట, నెంబర్ వన్ కాలనీ ,జల్లి క్రీస్తు నగర్ సూర్యాపేట తండా, గురజాల గ్రామాలలోని చర్చిలలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు శిలువపై చివరిసారిగా మాట్లాడిన ఏడు మాటలు ఏడుగురు వ్యక్తులు ధ్యానించారు. భక్తులనుద్దేశించి రెవ ఇ సహెూదర్ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో అమ్మగారు ఇ స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల అశోక్ గౌడ్, పాస్టరేట్ సెక్రటరీ గోపి శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బండారి బిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజిలిజం సెక్రెటరీ గట్ల రవీందర్, యూత్ సెక్రెటరీ గట్లహనోక్, ట్రెజరర్ శంకేశి రంజిత్, స్త్రీల మైత్రి సెక్రెటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిని, పెద్దలు ఎం.సాంబయ్య కన్నం భాస్కర్, కందిక సునీల్, పెంతల శ్రీనివాస్, నవీన్, జన్ను రవి, సింగారపు అశోక్, బద్రు, జయరాం, నాగు, శ్రీను, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : పవిత్ర శుక్రవారం ప్రార్థనలో భాగంగా రెడ్డిపాలెం గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో సిలువ మార్గంలో పాల్గొన్నారు. విచారణ గురువు, గ్రామ పెద్దలు, ప్రజలందరిని భక్తి శ్రద్ధలతో పరిశుద్ధ సిలువ మార్గంలో నడిపించి శిలువను స్తుతిస్తూ సామూహిక ప్రార్థనలు జరిపించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్యామల బాలరెడ్డి. పరిశుద్ధ శిలువ మార్గంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

దామెర : మండలంలోని పులుకుర్తి గ్రామంలో పునీత జాన్ బిట్టో దేవాలయంలో గుడ్ ఫ్రైడే వేడుకలు స్థానిక ఫాదర్ రవి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది .ఈ సం ద ర్భంగా మాట్లాడుతూ ఏసుక్రీస్తు సర్వమానవాళికి పాపుల రక్షణకై కొరడాలతో కొట్టబడి తలపై ముళ్ళ కిరీటం ధరించి చేతులు కాళ్లపై మేకులను కొట్టబడి తనరక్తాన్ని చిందించుచూ మరణించిన రోజు అన్నారు. సిలువ మార్గం పునీత జాన్ బిట్టు దేవాలయం నుండి చెరువు వద్ద ఉన్న కొండపైకి శిలాయాత్ర కొనసాగినది.

ఈ కార్యక్రమంలో గోవింద్ సరోజన ,శాంతి కుమార్, జిల్లెల్ల కష్ణవేణి మురళి ,ఇన్ ఫ్రాన్సిస్, సంఘ పెద్దలు గోవిందు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆత్మకూర్

కులవృత్తుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పెట్టుకొని కోట్లాది రూపాయలను కేటాయించి ప్రోత్సహిస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన యాదవ కులస్తులు హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ వారికి పెద్దపీట వేస్తున్నారన్నారు. యాదవ కులస్తులకు ఇప్పటికే గొర్రెలను అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించామని ఆఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చూస్తున్న ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. గొల్ల కురుమలకు గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడం కోసం అందరికి గొర్రెలను అందించి వారిఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని ఎమ్మెల్యే అన్నారు.యాదవ కులస్తులకు త్వరలోనే మరిన్ని పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎనుకతల్లా రవీందర్,దుంపలపెల్లి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి,జిల్లా నాయకులు వంగల భగవాన్ రెడ్డి,వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, మొగిలి,ఎండీ అంకూస్,పాపని రవీందర్,బాషాబోయిన పైడి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

అధిక విద్యుత్ సరఫరాతో 30 ఇళ్లలో పరికరాలు దగ్ధం

శివాజీ రోడ్ లో జనం బెంబేలు..



నవతెలంగాణ-నర్సంపేట

అధిక విద్యుత్ సరఫరాతో 30ఇండ్లల్లో విలువైన ఇంటి పరికరాలు దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది.శుక్రవారం గాలిదుమారం వల్ల పట్టణంలోని 24 వార్డులో శివాజీ రోడ్ లోని విద్యుత్ ట్రాన్సుర్ నుంచి ఆకస్మికంగా అధిక విద్యుత్ సరఫరా అయింది. షాట్ సర్క్యూట్ ఏర్పడి 30 ఇండ్లల్లో ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ పరికరాలు దగ్ధమయ్యాయి.ఈ సమయంలో గొల్ల సతీష్ అనే వ్యక్తికి చెందిన ఇంట్లో నుంచి మంటలు చెలరేగాయి. కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లారు.మంటలు వ్యాప్తి చెందకుండా చుట్టుపక్కల వారు తాళాలు పగల కొట్టి ఆర్పే ప్రయత్నం చేశారు.అంతలోనే అగ్ని ప్రమాద శాఖ వాహనంతో సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పే చర్యలు చేపట్టారు.అప్పటికే ఇంట్లోని ల్యాప్ టాప్, టీవీ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు దగ్ధమయ్యాయి.విలువైన వస్తువులు,నగదు దాదాపు రూ.1.60లక్షల విలువచేసే వస్తువులు విద్యుత్ఘాతంతో దగ్ధమైనట్లు బాధిత కుటుంబ సభ్యులు బోరున రోదిస్తూ చెప్పారు. మిగతా వారింట్లో కూడా టీవీ,ల్యాప్ టాప్ లు, రిఫ్రిజిరేటర్ లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు దగ్ధం కాగా వారు ఇంట్లో మంటలు చెలరేగకుండా జాగ్రత్త పడ్డారు. దాదాపు లక్షలాది విలువచేసే ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు.వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి సందర్శించి విద్యుత్ అధికారులతో మాట్లాడారు. ట్రాన్స్ఫార్మర్ పరిధిలో నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, ఈ ప్రమాదంలో నష్టం అంచనా వేసి బాధితులను ఆదుకోవాలని కోరారు.

కళ్యాణ లక్ష్మీ గ్రాండ్ రీ ఓపెన్

ప్రారంభించనున్న బాలయ్య హీరోయిన్ హనీ రోజ్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండలో కళ్యాణలక్ష్మీ షాపింగ్ మళ్లీ పున: ప్రారంభమవుతోంది. బస్టాండ్ సమీపంలోని ఈ షోరూం అన్ని హంగులతో ముస్తాబైంది. శనివారం సాయంత్రం 6:01 నిమిషాలకు షోరూంను వీరసింహారెడ్డి హీరోయిన్ హనీ రోజ్ ప్రారంభించనున్నారు. షోరూంలో సరికొత్త వెరైటీలు అందుబాటులో ఉంచుతున్నట్లు షోరూం నిర్వాహకులు లక్ష్మణ్ దాస్‌అటల్, శరద్ కేలోయ, అంకిత లోయ, విజయ్ అటల్, ప్రదీప్ తెలిపారు. షోరూంలో డిజైనర్ సారీస్, సిల్క్ సారీస్, గార్గ్స్, చుడిదార్, డ్రెస్ మెటీరియల్, మెన్స్ వేర్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ షోరూంలో సరసమైన ధరలకే దుస్తులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రజలు షోరూంలో షాపింగ్ చేయాలని కోరారు.

పర్వతాల శివాలయానికి ఫ్యాన్లు వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం గుడికి కల్లెడ గ్రామానికి చెందిన ఆదొండ చేరాలు శుక్రవారం తన తల్లదండ్రులు ఆదొండ సాయిలు, ఐలమ్మ ల జ్ఞాపకార్థం గుడికి 2 ఫ్యాన్లను వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు, సిబ్బంది తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

అనుదీప్ శర్మకు జాతీయ నంది పురస్కారం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రాజరాజేశ్వరాలయం ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ వేద వైదిక పురోహిత భాస్కర బిరుదుతోపాటు ఉత్తమ జాతీయ నంది పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ పట్టణంలోని శ్రీ త్యాగరాయ గానసభ సమావేశ మందిరంలో శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో శోభకృత నామ ఉగాది పురస్కారమహోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలోని 12 మంది అర్చకులను ఉత్తమ జాతీయ నంది పురస్కారంతో సత్కరించారు. జాతీయ నంది పురస్కారం అందుకున్న అనుదీప్ శర్మను స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీలు వావిలాల వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మ రవి, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్, పురోహితులు పల్నాటి జలంధర్, పలువురు నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

మహిళపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట

బాధితరాలి భూమిలో కొంతమంది వ్యక్తులు పని చేస్తుంటే, అక్కడికి బాధితురాలు వెళ్ళగా పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని మహిళపై దుర్భషలాడుతూ కొట్టి గాయపరచగా బాధిత మహిళ ఫిర్యాదు మేరకు దాడిచేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన మసకే స్వప్న భూమి వద్ద కొంతమంది వ్యక్తులు పనులు చేస్తుండగా, గమనించిన ఆమె అక్కడికి వెళ్ళగా అదే గ్రామానికి చెందిన కొమ్ముల జీవన్, మల్లికార్జున్‌లు ఆమెను గమనించి పాత గొడవలను దృష్టిలో పెట్టుకొని ఇక్కడికి ఎందుకు వచ్చావు అంటూ దుర్భాషలాడుతూ చేతులతో కొట్టగా, జీవన్ అనేవ్యక్తి ప్రక్కనే ఉన్న కర్రను తీసుకొని కొట్టినాడని వీరికి సపోర్ట్‌గా పక్కనే ఉన్న రేణిగుంట్ల ఐలయ్య, అతని కుమారుడు హనుమంతు స్వప్నను తిట్టి కొట్టినట్లు తెలిపారు. బాధితురాలు స్వప్న ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రేపు వారాల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ క్రాసురోడ్డు విశ్వక్‌సేనా సేవా సమితి కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వారాల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పావుశెట్టి నర్సింహరాములు, కందుకూరి సంజీవ్ తెలిపారు. శుక్రవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో వారాల సంఘం హసన్‌పర్తి, వరంగల్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈసమావేశానికి వారాల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొరిగింజ శ్రీరాములు, రాష్ట్ర అధ్యక్షులు గాజుల క్రిష్ణ తోపాటు రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులు, అన్ని జోన్ల అధ్యక్ష, కార్యదర్శులు, అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి సభ్యుడు సభాప్రాంగణానికి 20 నిమిషాలు ముందుగా హాజరై సమావేశమును విజయవంతం చేయగలరని కోరారు. ఈ సమావేశంలో కందుకూరి లక్ష్మీనారాయణ, పావుశెట్టి వెంకటేషం, గుండమీది రవీందర్, జిల్లా నాయకులు దూబల సురేష్, కందుకూరి శ్రీనివాస్, పావుశెట్టి సాంబయ్య, నాయకులు గంట సాంబయ్య, బోదు వెంకటేష్, బోదు సింగయ్య, గౌరిశెట్టి సత్యనారాయణ, గంట నాగేశ్వర్, సంజీవ్, పావుశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

నవతెలంగాణ-గార్ల

దైవ కుమారుడు, కరుణామయుడైన ఏసు క్రీస్తు మానవాళిని పాపాల నుంచి విముక్తి చేయడానికి ఈ లోకంలో జన్మించి శిలువ పై రక్తం చిందించి ప్రాణాలు అర్పించారని ఆర్ సియం చర్చిఫాదర్ దిలీప్ కుమార్ అన్నారు.మండల కేంద్రంతో పాటు, మండల వ్యాప్తంగా వివిధ చర్చి లలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శిలువపై ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు కావడంతో త్యాగానికి ప్రతీకగాఉదయాన్నే క్రైస్తవులు ఉపవాస దీక్షలు చేపట్టి భక్తిశ్రద్ధలతో,అరాధన గీతాలతో ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్ సియం చర్చి దైవజనులు దిలీప్ కుమార్ అధ్వర్యంలో సిలువ వేయబడిన ఏసుక్రీస్తును ఆయన శ్రమలను ధ్యానం చేస్తూ 14 స్థలాలలో దేవున్ని ఘనంగా ఆరాధిస్తూ సిలువ యాగం చేపట్టి పట్టణ పుర వీధుల గుండా శిలువ మార్గం నాటికను ప్రదర్శిస్తూ సుమారుగా 400 మంది భక్తులతో చేపట్టిన ప్రదర్శన పలువురిని కండ్లకు గట్టినట్లు అలోచింపజేసింది. అనంతరం బాల భవన్ వద్ద ఏర్పాటు చేసిన ఏసుక్రీస్తు శిలువను భక్తులు తాకి ప్రార్థించారు ఈ సందర్భంగా



దైవజనులు దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు అనుసరించిన శాంతి మార్గం సిలువలో పలికిన ఏడు మాటలను సందేశం ఇచ్చారు. ప్రేమ,దయ,కరుణ,జాలి మనిషిని మరింత ఉన్నతంగా మార్చుతాయన్న ప్రభువు సూక్తులను అనుసరించాలని ఏసుక్రీస్తు త్యాగాలను స్మరిస్తూ భక్తులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో దైవజనులు తంబి జోసెఫ్, టెస్టిన్ సిస్టర్స్ టెస్సి, జెయిన్స్, రోష్మి, అంజలి, బాలస్వామి , సంఘస్తులు రమేష్ ,కిరణ్, ప్రేమ్ కుమార్, నరేష్ ,బాలు, రానా సచిన్, శశిరేఖ, నిర్మల వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్లో గల అగాపే ఫుల్ గాస్పల్ చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ ఏసు క్రీస్తు మానవాళి రక్షణ కొరకు సిలువపై తన విలువైన రక్తమును చిందించి చనిపోయిన రోజునే ప్రపంచమంతా గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా హాజరైన భక్తులందరూ ప్రార్థనలు చేసి, కీర్తనలు ఆలపించి, సిలువ మీద ఏసు ప్రభువు పలికిన మాటలను ధ్యానం చేశారు.

ఏసుక్రీస్తు వారు మానవాళిపై చూపిన ప్రేమ త్యాగము అందరూ గ్రహించి సాటి మనుషులను కూడా అలాగే ప్రేమతో చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పిల్లి మత్తయి డోలి, మధు డోలి, రాములు ,సరిత ,చేతి సతీష్, సంతోష్, కర్ర నరసింహ రెడ్డి ,యాకయ్య రాము ,కపాకర్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-గార్ల

రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు మాజీ ఎంపీపీ,ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్‌లాల్ శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి స్థానిక మసీదు లో పండ్లు, సీట్లను అందజేశారు.అనంతరం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ సభకు తరలిరావాలి

నవతెలంగాణ-పెద్దవంగర

నేడు హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభకు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలిరావాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన బొమ్మకల్‌లో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ అరాచకాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని విమర్శించారు. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. నరేంద్ర మోడీసభను కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు తలారి సోమయ్య, రంగు శ్రీను గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు తూటికి పితృ వియోగం

నవతెలంగాణ-నెల్లికుదురు



సీపీఐ మండల సహాయ కార్యదర్శి తూటి వెంకటరెడ్డి తండ్రి రాఘ వరెడ్డి(82) అనారోగ్యంతో మండలంలోని వెంకటాపురంలో మతి చెందగా ఆయన మతదేహాన్ని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భామనపల్లి అజయ్‌సారథి సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కమ్యూనిస్టుఉద్యమానికి రాఘవరెడ్డి ఎనలేనిసేవలు చేశారన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి,రవీందర్ రెడ్డిలను ఓదార్చారు. పరామర్శలో మండలపార్టీ కార్యదర్శి వరిపల్లి వెంకన్న, జిల్లా పార్టీ నాయకులు పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న,డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర శ్రావణ్, చిర్ర వెంకన్న, సత్యనారాయణ, లింగ్యా నాయక్ తోపాటు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుర్తురు సర్పంచ్ మోత్యూరి రవీంద్ర చారి అన్నారు గురువారం మండలంలోని గుర్తురు గ్రామంలో చేపట్టిన కంటి వెలుగు శిబిరమును ఈజీఎస్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్ తో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రెండో విడత పూర్వ చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్ చేయిస్తూ కంటి అద్దాలను అందజేస్తున్నారని ఇది పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు అన్ని వర్గాల ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తారని పరిసర ప్రాంత ప్రజలు కూడా పరీక్షలు చేయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెరుగు మాధవి రమేష్ గౌడ్, రైతు కోఆర్డినేటర్ సింగారపు కుమార్, వార్డు సభ్యులు వైద్య సిబ్బంది డాక్టర్లు ప్రజలు పాల్గొన్నారు.



ఎల్టీఆర్ కేసులు పెట్టించడం సమంజసం కాదు



నవ తెలంగాణ-బయ్యారం

కొంత మంది రాజకీయ నాయకుల స్వార్థం కోసం ఇద్దరు వ్యక్తుల తోటి ఇటుక బట్టీలపై ఎల్టీఆర్ కేసులు పెట్టించడం సమంజసం కాదని సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినసేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని గంధంపల్లి, కొత్తపేట, నామలపాడు పరిధిలో ఉన్న పెంకుఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలకు గత 40 సంవత్సరాలుగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఇటుక బట్టీలపై ఆధారపడి వేల మంది కార్మిక కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని, ప్రత్యక్షంగా పరోక్షంగా మరి కొన్ని వేలకుటుంబాలు జీవిస్తున్నారన్నారు. చెరువు నుండి మట్టి తవ్వకాలు ఆపాలని ఇటుక బట్టీలు మూయించాలని కొంత మంది స్వార్థపరులు వారి మనుగడ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, వారి ఆరాచకాలు తారాస్థాయికి చేరాయనో, బట్టీల పై నేడు కేవలం బట్టి యజమానులే ఆధారపడి లేరని వేలమంది కార్మికుల కుటుంబాలు, ట్రాక్టర్లు, లారీల యజమానులు, మోటార్ కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు.

ఇక్కడ ఉన్న ఇటుక బట్టీల ఇండస్ట్రీస్ ఆగిపోతే భవిష్యత్తులో చాలా నష్టపోతామని, ఇప్పటికైనా కొంతమంది చేస్తున్న కుట్రను తిప్పి కొట్టాలని, లేని యెడల సేవాలాల్ సేన ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో రైతు సేన మండల అధ్యక్షులు గుగులోతు నరేష్‌నాయక్, జిల్లా నాయకులు లక్ష్మానాయక్, నాగ నాయక్, మండల ప్రచారకార్యదర్శి భూక్య చిరంజీవి నాయక్, మహేష్, మంగీలాల్, రామచంద్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఒడే మొదటి బడి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో గురువారం తల్లి దండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ యాకాంతంగౌడ్ మాట్లాడుతూ పిల్లలకు అమ్మవడే మొదటి బడి అని, క్రమశిక్షణ తల్లిదండ్రుల నుంచే నేర్చుకుంటారన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులపై తీవ్రప్రభావాన్ని చూపుతుందని విద్యార్థుల ను మొబైల్ ఫోన్, టీవీలకు సాధ్యమైనంతవరకు దూరంగా ఉంచాలని కోరారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే సేవా భావం అలవాటు చేయాలన్నారు.

అంధత్వ నివారణకు కృషి చేయాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అంధత్వ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పత్తేపురం గ్రామంలో చేపట్టిన కంటి వెలుగు శిభిరాన్ని సర్పంచ్ గూడెల్లి సోమనరసమ్మ తో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలో కంటి చూపుతో బాధపడుతున్న పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఊరురా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కంటి వెలుగు శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలతో పాటు ఆపరేషన్ చేయించడానికి పాటుపడుతున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన శిబిరాలను ప్రతి ఒక్కరు సభ్యులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, వార్డు సభ్యులు రవి , మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వైద్య సిబ్బంది, ప్రజలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేట నూతన కార్యవర్గ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

మాల ఉద్యోగ, ఉపాధ్యాయుల అసోసియేషన్ తొర్రూరు మండల నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం స్థానిక హైస్కూల్ ఆవరణలో జరిగింది. అధ్యక్షులుగా పేరం ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గొడిశాల రఘు, కోశాధికారిగా అక్కపల్లి పెళ్లి కుమారస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా యనమల యాకయ్య, గౌరవ అధ్యక్షులుగా చదల దర్గయ్య, ఈ సంఘం గౌరవ సలహాదారులుగా గోడిశాల దేవదాసు, సంద్రరాములుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం మాలలు, మాల ఉద్యోగులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మేట అనే సంస్థ మాల లు ఎక్కడున్నా వారి అభివద్ధి కషి చేస్తుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన మాలలకు ఈ సంఘం ఎప్పటికీ బాసటగా ఉంటుందనీ ఆయన తెలిపారు.

మేటి సంఘం అభివద్ధిలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల సహకార ఉండాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన మాలలకు ఈ సంఘం అభివద్ధికి కషి చేస్తుందని, మాలల అనాధ పిల్లలకు ఆర్థిక సహకారం అందిస్తుందని, వారిఅభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు బేత మల్ల శీను, బే తమల్ల కష్ణమూర్తి, గొడిశాల వెంకటేశు, యనమల మహేందర్, యనమాల శీను , యనమల యాకయ్య, బూర్గుల యాకన్న, బూర్గుల యాకమధు తదితరులు పాల్గొన్నారు.

మాలల ఆత్మగౌరవ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-గూడూరు

ఈనెల 11న మండల కేంద్రంలో మాలల ఆత్మగౌరవ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గుర్రాల లింగయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్ లు అన్నారు శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిదురు హరీష్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి హాజరైన వారు మాట్లాడుతూ ఈనెల 11న జరిగే మాలల ఆత్మగౌరవ సమ్మేళనానికి భారీగా మాలలు కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మాట్లాడుతూ సభకు జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లు అంశాలు సూచించడం జరుగుతుందని పేర్కొన్నారు దళిత బంధు అందరికీ వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. రాజకీయంగా మాలలు బలంపేతం చేయుట. మాల సామాజిక ఉద్యమాలతో పాటు బీసీలను కలుపుకొని రాజకీయ ఉద్యమం చేయడం. రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా అధికారులు నిర్వహించాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం. రాష్ట్ర నాయకులు అనపర్తి వీరన్న. వెంకన్న బత్తుల మహేష్ తదితరులు పాల్గొన్న

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా వేం నితిన్ రెడ్డి

నవతెలంగాణ-గూడూరు


బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన వేం నితిన్ రెడ్డిని నియమిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సిరికొండ సంపత్ నియామక పత్రం అందజేశారు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కషి చేయాలని అన్నారు జిల్లా ఉపాధ్యక్షులుగా నియామాకమైన నితిన్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన జిల్లా నాయకులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు పార్టీ బలోపేతానికి నిరంతరం కషి చేస్తానని అన్నారు


ఘనంగా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ ప్రమాణ స్వీకారోత్సము

నవతెలంగాణ-తొర్రూరు

స్థానిక సమత డిగ్రీ కళాశాల ఆవరణలో చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. తొర్రూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాత్తాద శ్రీ వైష్ణవులు పూర్వం నుండి ప్రతి గ్రామంలో పంతులుగా, వైద్యులుగా, అయ్యవారి లాగా ఎంతో సేవ చేసేవారని, ప్రముఖ కవి చిన్నయ్య సూరి వీరి కులం వారే కావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఒక సంఘం ఏర్పరుచుకొని నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ఎన్నికలు నిర్వహించుకొని వీరి ఉనికిని మరియు పునర్ వైభవాన్ని సమాజానికి తెలియజేయడానికి కషి చేస్తున్నందుకు అభినందిస్తున్నానన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసిసంఘ భవన నిర్మాణం కొరకు సుమారు 600 గజాల స్థలాన్ని తొర్రూరు గ్రామంలో ఇప్పిచ్చేందుకు కషి చేస్తానని చెప్పినారు. అనంతరం చాత్తాద శ్రీ వైష్ణవ రాష్ట్ర సంఘ వైస్ ప్రెసిడెంట్ తులసి సత్యనారాయణ, మహిళా వైస్ ప్రెసిడెంట్ బిక్కుమల్ల నిర్మల, సెక్రటరీ వెంకటరమణ మరియు ధర్మపురి శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ అభివద్ధికి ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సీనియర్ నాయకులు శ్రీమాన్ అప్పనాధ స్వామి, శ్రీమాన్ నరసింహస్వామి, వరంగల్ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గిరిధర్ కష్ణ, వరంగల్ నియోజకవర్గం అధ్యక్షులు దాస్యం శ్రీనివాస స్వామి, నర్సంపేట నియోజకవర్గం నాయకులు దాస్యం రంగనాథ స్వామి ఈ కార్యక్రమం లో పేరంబూదరు శేషగిరి స్వామి, పరంకుశం రఘు నారాయణ, పేరంబూదూరు సంపత్ , తిరుక్కోవల్లురు సందీప్, తిరునగరి శ్రీనివాస స్వామి, కురికాల కమలాకర స్వామీ, తిరునహరి ఉమా మనోహర స్వామి, కల్లెడ వెంకటేశ్వర్లు, రఘు, చక్రధర్, తిరునగరి విద్యాసాగర్, పరాంకుశం నరసింహ స్వామి పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్-భూపాలపల్లి, ములుగు, జనగామ
శనివారం 08 ఏప్రిల్ 2023





సింగరేణిని నట్టేట ముంచుతున్న కేసిఆర్-టీబీజీకేఎస్

- మహాధర్నాను ఉద్దేశించి బీఎంఎస్ ప్రశ్నల వర్షం
- బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్



నవతెలంగాణ- కోల్‌బెల్ట్

భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సిరులొలికించే సింగరేణి సంస్థను బిఆర్ ఎస్ -టీబీజీకేఎస్ లు నట్టేట ముంచుతున్నాయని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం(బిఎంఎస్) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం భూపాలపల్లి ఏరి యాలను కేటికే ఓసి -3 లాంగ్ వాల్ ప్రాజెక్టులో కార్మికులను కలుసుకొని ఆయన మాట్లాడుతూ నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ బిఆర్ఎస్- టీబీజీకేఎస్‌లు తలపెట్టిన జంగు సైరన్ మహా ధర్నాను ఉద్దేశించి ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ కల్లబొల్లి బూటుకపు మాటకలతో తెలంగాణ యావత్తును మభ్య పెట్టారని మండిపడ్డారు. సింగరేణి యాజమాన్య నిర్లక్షం వల్ల, కేసీఆర్ ప్రభుత్వం తీరుతో సింగరేణి మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, రాష్ట్ర పవర్ యుటిలిటీస్ నుండి సింగరేణి బొగ్గు, విద్యుత్ బకాయిలు సుమారుగా రూ.25,000 వేల కోట్ల రూపాయలు అప్పులుగా చేరుకున్నాయని వివరించారు. తెలంగాణ రాక ముందు ఉమ్మడి రాష్ట్రంలో సింగరేణికి మిగులు నిధులు 3,500 కోట్ల రూపాయలు బ్యాంకుల్లో డిపాజిట్ గా ఉండేవని, ఇప్పుడు అవి ఉన్నాయా. సమాధానం చెప్పే దమ్ము కేసీఆర్‌కు ఉందా అన్నారు. సింగరేణి నిధుల డిపాజిట్ కోసం గతంలో బ్యాంకులు పోటీపడేవారని, నేడు అప్పుల కోసం సింగరేణి యాజమాన్యం బ్యాంకుల వద్దకు తిరుగుతున్నారో కేసీఆర్ చెప్పాలన్నారు. సింగరేణి జైపూర్ విద్యుత్తును తెలంగాణ ప్రభుత్వం వాడుకొని నేటి వరకు తిరిగి డబ్బులు సుమారుగా 10.000 వేల కోట్ల అప్పులు తిరిగి సింగరేణికి ఎందుకు చెల్లించడం లేదని అన్నారు. సింగరేణి బొగ్గు జెన్కో, ట్రాన్స్కో లు సింగరేణి బొగ్గు వాడుకొని తిరిగి సింగరేణికి డబ్బులు 15,000 వేల కోట్ల విద్యుత్ సంస్థలు బకాయిలు ఎందుకు చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వ బకాయి సింగరేణి సంస్థ రూ.35 వేల కోట్లు మొత్తంగా బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తే వడ్డి రూపంలో సింగరేణికి సంవత్సరానికి రూ.3, 500 ల కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వస్తుందని అన్నారు. సుమారుగా 45 నూతన బొగ్గు గనులు తెరవవచ్చు అని, లేదంటే 45 బొగ్గు బ్లాకులను సంస్థ వేలం ద్వారా పొందవచ్చున్నారు. 2023 - 2024 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో 49 శాతం వాట కల్గి ఉండి సింగరేణి అభివృద్ధి కోసం 1650 కోట్లు కేటాయిస్తే 51 శాతం వాట కల్గిన కేసీఆర్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించ లేదన్నారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న దోపిడీ నిజం కాదా అని నిలదీశారు. సింగరేణిలో గతం నుండే కొనసాగుతున్న మెడికల్ బోర్డు పేరును కేసీఆర్ మెడికల్ ఇన్ వ్యాలీడేషన్‌గా పేరు మార్చి బిఆర్ఎస్- టీబీజీకేస్ సాగిస్తున్న అవినీతిపై, డిల్లీ లిక్కర్ స్కాంలో ఈడి, సిబిఐకిఇచ్చిన ఫిర్యాదులో కవిత పై ఆరోపణలు, పుకార్లు షికార్లు చేస్తున్న అవినీతి మాట నిజం కాదా అని ప్రశ్నించారు. సింగరేణిలో టీబీజీకేఎస్ యూనియన్ ని ,తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొందపెట్టే సమయం ఆసన్నమైందన్నారు. సంస్థ ప్రయోజనాల కోసం, భావితరాల భవిష్యత్తు కోసం బీఎమ్ఎస్‌తో కార్మికులు కలిసిరావాలని కోరారు. ఆయనవెంట రెణికుంట్ల మల్లేష్ బ్రాంచి కార్యదర్శి, కడారి శంకర్, ఈర్ల సదానందం, ఎండి. యూసుఫ్ పిట్ కార్యాదర్శి, నారాయణ, శ్రీనివాస్, రాజు ఉన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నేటి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ తోట జనార్ధన్ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణను చేస్తున్న తరుణంలో దీనిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యకర్తలు, సింగరేణి కార్మికులు ప్రజల పాల్గొని విజయవంతం చేయాలని జనార్ధన్ కోరారు.

మహాదేవపూర్ : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నేడు శనివారం ఉదయం 11 గంటలకు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ కోరారు. మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్శిని రాకేష్ , మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరవుతున్నారన, మండల నాయకుల, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం సూరారం పెద్దంపేట సబ్‌స్టేషన్ పరిధిలో నేడు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకువిద్యుత్ అంతరం ఏర్పడుతుందని ట్రాన్స్కో శ్రీకాంత్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మెటనెన్స్ ఉన్నందున అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారు సహకరించాలని కోరారు.

పోడు రైతులపై అటవీ అధికారుల దాడులు అమానవీయం

- ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో అటవీ అధికారుల దాడులను, దౌర్జన్యాలు అవమానీయమని ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క అన్నారు. వెంటనే అటవీ అధికారుల దాడులు నిలిపివేయాలని, పోడు భూముల రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని, సామాన్య చిన్న సన్నకారు రైతులపై దౌర్జన్యం చేస్తున్న అటవీ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రైతులతో కలిసి ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ 2005లో కాంగ్రెస్ అటవీ హక్కుల చట్టం తీసుకువచ్చి పోడు కొట్టుకొని సాగు చేసుకుని బ్రతుకుతున్న రైతులకు పట్టాలు అందిస్తే, 2014లో తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక, బీఆర్ఎస్ రైతు పట్టా బుక్కులను తొలగించిందన్నారు. దాని స్థానంలో తెలంగాణ ప్రభుత్వ పట్టా పాసు బుక్కులను ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా అధికార పార్టీకి విన్నవించి పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరగా స్పందించిన ప్రభుత్వం వెంటనే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసి, సర్వే చేసి వెంటనే పాస్ బుక్కులను అందించాలని అధికారులకు ఆదేశాలు



ఇచ్చారన్నారు. సర్వే నివేదికను ప్రభుత్వాన్ని సమర్పించగా ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదన్నారు. పోడు భూముల్ని లాక్కుంటూ కంచె ఏర్పాటు చేసి జీవనోపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. పోడు రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేసి వారి భూముల్ని వారికి ఇవ్వాలని కోరారు. లేదంటే పోరాటానికి తాను సిద్ధమని అన్నారు.

మోదీకి నిరసన గళం వినిపించాలి

రాహుల్ గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేసిన కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా ప్రధాని మోడీకి లేఖల ద్వారా నిరసనగలం వినిపించాలని ఎమ్మెల్యే సీతక్క పిలుపునిచ్చారు.వ ఖలుగు జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేయగా ఆమె పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీ పై పార్లమెంట్ అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికం అని అన్నారు. ఉద్దేశ పూర్వకంగా గుజరాత్ లోని సూరజ్ కోర్టులో ఎప్పుడో వేసిన కేసును తెర మీదికి తీసుకువచ్చి పార్లమెంట్ అనర్హత వేటు వేయడం సిగ్గు చేటని అన్నారు. రాహుల్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక అనర్హత వేటు వేశారన్నారు. దేశ సంపదను గుజరాతీ కంపెనీలకు దోచి పెడుతున్న మోదీ స్వామ్యాన్ని కూల్చేలా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కిసాన్ సెల్ ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, ములుగు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, జిల్లా యూత్ నాయకులు నల్లెల్ల భరత్, జక్కుల రేవంత్ యాదవ్, ములుగు మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా, కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి కమ్మరి శంకరయ్య, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, అబ్బాపూర్ సర్పంచ్ గండి కల్పన- కుమార్, నర్సపూర్ సర్పంచ్ భద్రయ్య, కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి చక్రపు రాజు, మైనారిటీ సెల్ కార్యదర్శి అజ్జు, తదితరులు ఉన్నారు.

బమ్మెరలో బౌద్ధ, జైన ఆనవాళ్లు

- చరిత్ర పరిశోధకుడు, కవి, రచయిత రెడ్డి రత్నాకర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

బమ్మెర గ్రామం అతి ప్రాచీనమైన నాగరికత పొడవునా ప్రాముఖ్యం కల గ్రామంగా తెలంగాణ చరిత్రలో నిల్చిపోతుందని చరిత్ర పరిశోధకుడు, కవి, రచయిత రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బమ్మెర గ్రామాన్ని సందర్శించి, పరిశోధించి శిలా యుగ సంస్కృతితో పాటు బౌద్ధ, జైన చారిత్రిక ఆధారాలను గుర్తించారు. ఈ సందర్భంగా రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ బమ్మెర గ్రామంలో బీసిఏ 5 వేల సంవత్సరాల కిందటి ఆదిమానవులు జీవించినట్లు తెలుస్తుందని అన్నారు. బమ్మెర చెరువు మత్తడి పైభాగంలో విశాలమైన పరుపుబండపై అనేక సంఖ్యలో ఆధారాలు ఉన్నాయన్నారు. నాటి కాలంలో సాగుచేసిన పొలాలు పరుపు బండ పక్కన ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, రాతి పనిముటు లభించిందని అన్నారు. ఈ గుట్ట నుండి ఆది మానవులు శిలను తొలిచి పెద్ద పెద్ద సమాధులు నిర్మించారన్నారు. శివాలయం,పోతన సమాధి, పోతన నీరు తోడిన బావి పరిసరాలలో గతంలో ఉండే సమాధులన్ని సాగులో బాగంగా కనుమరుగయ్యాయని అన్నారు. శాతవాహనుల కాలం నాటి బౌద్ధ ఆయక స్తంభం శకలాలు కనుగొనబడ్డాయని. ప్రసిద్ధ చరిత్ర పరిశోధకుడు ఈమని శివ నాగిరెడ్డి ప్రాథమికంగా ధృవీకరించారని అన్నారు. బమ్మెర సమీప గ్రామంలో ఉన్న గూడూరులో బౌద్ధ స్తూపం ఉన్నట్లు వివరించారు. బమ్మెరలోని శివాలయం చాళుక్యుల కాలం నాటివని తెలుస్తుందని అన్నారు. ఇవే కాక అనేక శిల్పాలు ఉన్నాయన్నారు. గతంలో కాజీపేట రైల్వే స్టేషన్





పరిసరాలలో భైరవి శిల్పం వెలుగు లోకి తెచ్చారన్నారు. గతంలో లింగాల గణపురం మండలం నేలపోగుల గ్రామంలో జైన యక్షిణి శిల్పాలను పత్రికాముఖంగా ప్రకటించామన్నారు. స్మారక మందిరం ఆనుకొని ప్రాచీన వైష్ణవ ఆలయం ఉన్నట్లు తెలుస్తుందని అన్నారు. ఈ చారిత్రిక ఆధారాలను బట్టి పోతన కాలం నాటికే శివాలయం, రామాలయం ఉన్నట్లు తెలుస్తుందని అన్నారు. ఇంకా పురావస్తు లోతైన పరిశోధన చేయాల్సి ఉందన్నారు. బమ్మెరలో గ్రామీణ మ్యూజియం ఏర్పాటు చేస్తే ఈ చారిత్రక ఆధారాలకు రక్షణ దొరుకుతుందని తెలిపారు. బమ్మెర పర్యాటక అభివృద్ధిలో గుట్ట, సుందరమైన చెరువు కట్ట మత్తడి పరిసరాలను చేరిస్తే, పర్యాటకులు సేద దీరడానికి వీలుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

రేషన్ డీలర్ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రేషన్ డీలర్ల. సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి గ్రామానికి చెందిన కమ్మ గాని రమేష్ గౌడ్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గతంలో మండల రేషన్ డీలర్ అధ్యక్షునిగా. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, జనగాం జిల్లా ఉపాధ్యక్షుడు బాధ్యతలు నిర్వహించనన్నారు సంఘసంక్షేమం దృష్టిలో పెట్టుకొని వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారని తెలిపారు. రేషన్ డీలర్ల సంక్షేమంతో పాటు గౌరవ వేతనం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. తన నియామకానికి కృషిచేసిన ప్రతి రేషన్ డీలర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ములుగు జిల్లా పంచాయతీకి 'పురస్కారం'

జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య

నవతెలంగాణ- ములుగు



కేంద్ర పంచాయతిరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన జాతీయ పంచాయతీ అవార్డులలో ములుగు జిల్లా పంచాయతి కి జాతీయస్థాయిలో రెండవ స్థానం దక్కినదనీ జిల్లా పంచా యతీ అధికారి కె వెంకయ్య తెలిపారు. ఇటీవల జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీ ల నుండి జాతీయ పంచాయతి అవార్డులకు పాల్గొనగ అన్ని పంచాయతీలా ప్రదర్శన ఆధారంగా జిల్లా కు అవార్డు ప్రకటించడం జరిగినదన్నారు. ఈ నెల 17 వ న దేశ రాజధాని ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా జాతీయ అవార్డు మరియు రూ. 3 కోట్ల క్యాష్ రివార్డు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.ఇట్టి అవార్డు ప్రధాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్, జిల్లా పంచాయతి అధికారి హాజరు కావడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపూర్ణ మద్దతు, దిక్సూచి, సర్పంచ్, ప్రజా ప్రతినిధుల సహకారం, గ్రామ పంచాయతి కార్యదర్శుల,ఎంపిఓల కృషి ఫలితంగా అవార్డు దక్కడం, నూతన జిల్లా ములుగుకు జాతీయ అవార్డు రావడం శుభపరిమానమని వెంకయ్య తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని కుందారం గ్రామంలో మాజీ సర్పంచ్ గంగపురం నర్సింహులు తండ్రి చంద్రయ్య ఇటీవల మృతిచెందాడు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే రాజయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాలో మండల ధ్యక్షుడు బస్వాగాని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకులు రామచందర్ గోపాల దాసు, ఉపేందర్, యాకన్న, విష్ణు పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన వికలాంగుడు చిట్యాల వెంకన్న కు శుక్రవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయాన్ని అందించారు. ముచ్చింతల రజిని జయంతి సందర్భంగా కిరణ్ కుమార్ సహకారంతో 25 కేజీల బియ్యం,నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు యతిపతి శ్రీకాంత్ ,జీడి హరీష్ సభ్యులు గాదేపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.